# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
9-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 49

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# తమిళనాట మరో ట్విస్టు

నాలుగు డిమాండ్లకు అంగీకరించాలని పట్టు

నేడు తుది నిర్ణయం తీసుకొనే అవకాశం

విజయ్‌కి గవర్నర్ నుంచి ఇంకా అందని ఆహ్వానం

వీసీకే మద్దతు ఇస్తే నేడే దళపతి ప్రమాణ స్వీకారం

బయటి నుంచే మద్దతు ఇస్తామన్న సీపీఐ, సీపీఎం

బెంగళూరుకు చేరిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు




తమిళనాడు రాజకీయాల్లో శుక్రవారం మధ్యాహ్నం నుంచి నరాలు తెగే ట్విస్టులు చోటు చేసుకున్నాయి. జోసెఫ్ విజయ్ అనే నేనూ.. అంటూ శనివారం ప్రమాణ స్వీకారానికి విజయ్ సిద్ధమయ్యారన్న సంకేతాలు టీవీకే వర్గాల్లో జోష్‌ను నింపి సంబరాల్లో ముంచెత్తాయి.

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** ఎట్టకేలకు తమిళనాడులో విజయ్ కు లైన్ క్లియర్ అయింది. సరికొత్త పొలిటికల్ శకం ప్రారంభం అయ్యింది. సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రీ కళగం అధికార పీఠాన్ని అధిష్టించేందుకు మార్గం సుగమం అయ్యింది. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ప్రతిష్టంభనను

2లో

తమిళనాడులో దూకుడు మీద ఉన్నారు విజయ్. అక్కడ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలను మట్టికరిపించి మెజారిటీ సీట్లు దక్కించుకున్నారు. అధికారానికి దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు ఆయన తదుపరి టార్గెట్ ఏపీ అని ప్రచారం నడుస్తోంది.





# ఏపీలో టీవీకె?!

## విజయ్ పార్టీ విస్తరణ..

## తెర వెనుక కాంగ్రెస్


## క్రిస్టియన్ మైనారిటీ ఓటు బ్యాంకు పై గురి

## వైసీపీలో గుబులు

- మిగతా 2వ పేజీలో

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

త్వరలో ఏపీ పై కూడా ఆయన ప్రత్యేకంగా ఫోకస్ పెడతారన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. రాష్ట్రంలో పొలిటికల్ స్పేస్ ఉండడంతో ఆయన ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా ప్రశాంత్ కిషోర్ ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది.



**మంచి ఫాలోయింగ్..** సినిమా నటుడిగా విజయ్ కు మంచి ఫాలోయింగ్ ఉంది దక్షిణాది రాష్ట్రాల్లో. ఏపీలో కూడా ఆయనకు యూత్లో మంచి అభిమానులు ఉన్నారు. అందుకే విజయ్ ను ఏపీలో రంగంలోకి దించితే బాగుంటుందన్న అభిప్రాయానికి ప్రశాంత్ కిషోర్ వచ్చినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన నేపథ్యంలో ఏపీ రాజకీయాలపై పీకే కు స్పష్టమైన అవగాహన ఉంది. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో ఉన్న శూన్యతను.. మూడో పార్టీగా భర్తీ చేసేందుకు ఇదే మంచి సమయమని ఆయన సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది.



# జగన్‌కు పని చేయను.!

## తేల్చి చెప్పిన ప్రశాంత్ కిషోర్

కృతజ్ఞతలు లేని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి

పార్టీ కోసం కృషిచేసిన షర్మిల

తల్లి విజయమ్మ పరిస్థితి ఘోరం

వైసిపి అధినేత పై ఒకప్పటి వ్యూహకర్త పీకే సంచలన కామెంట్స్

3లో

# అందరి దృష్టి మోదీ పైనే!

## రేపు తెలంగాణకు ప్రధాని

9వేల కోట్ల రూపాయలతో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన

సమరోత్సాహంతో బిజెపి శ్రేణులు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : భారతీయ జనతా పార్టీ తదుపరి టార్గెట్ తెలంగాణ. ఎలాగైనా అక్కడ అధికారంలోకి రావాలి



# మహానాడుకు చురుగ్గా ఏర్పాట్లు!

2200 ఎకరాల్లో సభా ప్రాంగణం

మూడంచెల భద్రతా వ్యవస్థ

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** తెలుగుదేశం పార్టీ మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో తొలిసారిగా టిడిపి పండుగ జరగనుంది. ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది.

3లో

## కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు

# భూమిపూజ చేసిన సీఎం

కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది: రేవంత్ రెడ్డి

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కన పెట్టాలన్న సీఎం

కొడంగల్‌ను రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న రేవంత్ రెడ్డి

వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని భక్తులకు కూడా ఈ ఆలయం మరింత చేరువగా ఉంటుందని అన్నారు. కొడంగల్‌లో శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యాగంలో



2లో

## బెంగాల్ కొత్త సీఎం

# సువేందూ..

## ఎంపిక చేసిన బిజెపి హై కమాండ్

కౌన్సిలర్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన నేత

మమతా బెనర్జీని రెండుసార్లు ఓడించిన జెయింట్ కిల్లర్



క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:పశ్చిమ బెంగాల్ సీఎం విషయంలో బిజెపి కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత సువేందు అధికారిని ఖరారు చేసింది. రెండుసార్లు మమతా బెనర్జీని ఓడించిన సువేందు వైపే బిజెపి అగ్రనేతలు మొగ్గు చూపారు. కోల్కత్తాలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం పశ్చిమ బెంగాల్ సీఎంగా సువేందూ





# విశాఖ సరికొత్త రికార్డు!

ఏపీ జిఎస్డిపి వృద్ధిలో ముందు వరసలో నిలిచిన ఆర్థిక రాజధాని

కలెక్టర్ల సదస్సులో వెల్లడి

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** విశాఖ మరోసారి చర్చకు దారి తీసింది. రాష్ట్ర ఆర్థిక రాజధాని

## డ్వాక్రా మహిళలకు

# గుడ్ న్యూస్!



రుణ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంపు

తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ సర్కార్. వారికి ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అందిస్తున్న వడ్డీ లేని రుణ పరిమితిని రెట్టింపు చేసింది. ఇప్పటివరకు అందిస్తున్న ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని తెలంగాణ మంత్రి సీతక్క స్వయంగా వెల్లడించారు. సభ్యులు తీసుకున్న రుణానికి సంబంధించిన

2లో

# ఇంటర్ బోర్డు రద్దు!

తెలంగాణ ప్రభుత్వ సంచలన నిర్ణయం

ఇకనుంచి 11, 12 తరగతులు పాఠశాల విద్యాశాఖలో విలీనం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. విద్య శాఖలో కీలక సంస్కరణల దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

2లో

# ఏపీలో టీవీకె?!

అయితే ఇప్పటికిప్పుడు కాకున్నా.. వచ్చే ఏడాదిలోగా ఏపీలో టీవీకే విస్తరణ ఖాయం అన్న ప్రచారం నడుస్తోంది.

**ఆ వర్గం పై గురి..**

విజయ్ ఏపీ వైపు దృష్టి పెట్టడానికి ప్రధాన కారణం క్రిస్టియన్ వర్గం. తెలంగాణతో పోల్చితే ఏపీలో క్రిస్టియన్ వర్గం ఎక్కువ. కోస్తాంధ్రలో ఆ వర్గం రాజకీయంగా కూడా ప్రభావితం చేస్తోంది. అయితే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ వర్గం అండగా ఉండేది. కానీ మారిన పరిస్థితుల నేపథ్యంలో మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి చాలా ఓటు బ్యాంకు చీలిపోయింది. ఇప్పుడు గాని విజయ్ ఎంట్రీ ఇస్తే.. ఆ వర్గం ఆయన వెంట చేరడం ఖాయం. ఇదే విషయాన్ని ప్రశాంత్ కిషోర్ విజయ్ కు చెప్పారట. మరోవైపు టాలీవుడ్ ప్రముఖ నిర్మాత ఒకరు విజయ్ కు ఒప్పించారట. అందుకు ఆయన సమ్మతించినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాదిలోగా టీవీ కే విస్తరణ ప్రకటన ఏపీలో ఉంటుందన్న టాక్ నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

**కాంగ్రెస్ మద్దతుతో..**

ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో విజయ్ పార్టీకి అండగా నిలిచింది. డీఎంకే కూటమిని వదిలి విజయ్ నీడన చేరింది. అందుకే విజయ్ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ కంటి ఏపీ పై ఫోకస్ పెడతారని తెలుస్తోంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా బలపడడం లేదు. అందుకే కాంగ్రెస్ టీవీకే విస్తరణ వెనుక ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీలో టీవీ కె విస్తరిస్తే ఆ పార్టీతో కాంగ్రెస్ పొత్తు కొనసాగుతుంది. కచ్చితంగా ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా మారుతుంది. ఆ అంచనా తోనే ప్రశాంత్ కిషోర్ విజయ్ కు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. అన్ని సవ్యంగా జరిగితే ఏడాదిలోగా ఏపీలో టీవీ కే విస్తరణ ఉంటుందన్న టాక్ అయితే మాత్రం పొలిటికల్ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకుకు గండిపడి ఆ పార్టీకి నష్టం జరగడం ఖాయం.

# అందరి దృష్టి మోదీ పైనే!

అనేది మోదీ, అమిత్ షా లక్ష్యం. అందుకోసం గట్టి ప్రయత్నాలు చేశారు కానీ వర్కౌట్ కాలేదు. తెలంగాణను తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్కు అవకాశము ఇచ్చారు ప్రజలు రెండుసార్లు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ కు సైతం చాన్స్ ఇచ్చారు. అయితే తమకు ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని చెబుతోంది భారతీయ జనతా పార్టీ. గత కొంతకాలంగా తెలంగాణపై ఫుల్ ఫోకస్ పెట్టింది. ఓట్లతో పాటు సీట్లు పెంచుకుంటూ వచ్చింది. కానీ ఈసారి మాత్రం ఏకంగా అధికారం పై గురి పెట్టింది.

**మనసు పెడితే అంతే..**

ఏదైనా రాష్ట్రంపై బీజేపీ మనసు పెడితే కచ్చితంగా కొల్లగొడుతుంది. ఈ విషయం పశ్చిమ బెంగాల్లో అర్థం అయింది. గతసారి ప్రయత్నం చేసిన పార్టీ అనుకున్నది సాధించలేకపోయింది. రెండోసారి ఫోకస్ చేసి.. వ్యూహాలు అమలు చేసి అధికారంలోకి రాగలిగింది. అదే ఫార్ములాతో తెలంగాణలో సైతం ముందుకు వెళ్లాలని చూస్తోంది. అందుకే రేపు పచ్చిమ బెంగాల్లో ప్రభుత్వం కొలువు దీరిన మరుక్షణం తెలంగాణ వైపు అడుగులు వేయనున్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఈనెల 10న గ్రేటర్ హైదరాబాదులో పర్యటించనున్నారు.

**అంతా వ్యూహంతోనే..**

తెలంగాణ విషయంలో పక్కా వ్యూహంతో అడుగులు వేస్తోంది భారతీయ జనతా పార్టీ. ప్రస్తుతం ఆ పార్టీకి తెలంగాణలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో బిజెపి ఊపు ను తెలంగాణలో సైతం కొనసాగించాలని చూస్తోంది. అందుకు తగ్గట్టు గ్రౌండ్ వర్క్ ప్రిపేర్ చేసుకుంటుంది. ప్రధానంగా మోదీ పై ఆశలు పెట్టుకుంది. మూడోసారి ప్రధాని అయిన తర్వాత ఆయన తెలంగాణలో తొలిసారిగా పర్యటిస్తున్నారు. భారీగా అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయనున్నారు. అభివృద్ధి అజెండాతో తెలంగాణ ప్రజల మనసును గెలవాలని చూస్తున్నారు. దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులకు ఈ పర్యటనలో భాగంగా నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారు.

**ఎదురుచూపు..**

తెలంగాణ సమాజం ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ ఏం చెబుతారు అనేదానిపై ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ జరగనుంది. బిజెపి తెలంగాణ వ్యాప్తంగా జన సమీకరణ చేసింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో దూకుడు మీద ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ.. ఈ సభలో ఎవరిని టార్గెట్ చేసుకుంటారు అనేది హాట్ టాపిక్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ పై ఎలా ను విరుచుకుపడతారు. అయితే కెసిఆర్ పై విమర్శలు ఉంటాయా? ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో గులాబీ పార్టీతో బిజెపికి పొత్తు ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. అందుకే కెసిఆర్ పై విమర్శలు చేస్తారా? లేదా? అనే దానిపై కూడా అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో అడుగుపెట్టిన తర్వాత రాజకీయ మార్పులు ఖాయమని పొలిటికల్ పండిట్స్ చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# బెంగాల్ కొత్త సీఎం సువేందూ..

అధికారి పేరును అమిత్ షా ప్రకటించారు. శనివారం ఆయన ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, బిజెపి పాలిత ముఖ్యమంత్రి, ఎన్డీఏ పక్ష సీఎంలు హాజరుకానున్నారు.

**కౌన్సిలర్ గా రాజకీయ ప్రస్థానం..**

ఒక సాధారణ కౌన్సిలర్ నుంచి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే స్థాయికి చేరుకున్నారు సువేందూ అధికారి. 1970 డిసెంబర్ 15న తూర్పు మేదినీపూర్ లోని కుర్కులీలో జన్మించారు. ఎంఏ వరకు చదివిన ఆయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. సువేందు 1995లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. ఆ పార్టీలో రాజకీయంగా ఎదిగారు. 2006లో తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు.

**మమతాకు అండగా..**

మమతా బెనర్జీ రాజకీయ ఉన్నతికి ఎంతగానో పాటుపడ్డారు సువేందు అధికారి. 2007లో నందిగ్రామ్ ఉద్యమం మమతా బెనర్జీ తో పాటు ఆయన రాజకీయ జీవితానికి ఒక మలుపు. నంది గ్రామంలో పదివేల ఎకరాలు సమీకరించి స్పెషల్ ఎకనామిక్ జోన్ ఏర్పాటు చేయాలని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టింది. దానిని ముందుండి నడిపించారు సువేందు అధికారి. నంది గ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో ఆయన ప్రాబల్యం పార్టీలో పెరిగింది. కీలక బాధ్యతలు కట్టబెట్టారు మమతా బెనర్జీ. 2009లో ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా గెలిచి మమతా బెనర్జీ మంత్రివర్గంలో చేరారు. తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యుడు ముకుల్ రాయ్ 2017లో పార్టీకి గుడ్ బై చెప్పారు. అటు తరువాత పార్టీలో సువేందు అధికారి ప్రభావం పెరుగుతూ వచ్చింది.

**అలా విభేదించి బయటకు..**

టీఎంసీలో మమతా బెనర్జీ తర్వాత రెండో స్థానం ఎవరిది అంటే సువేందూ అధికారి పేరు ప్రముఖంగా వినిపించింది. అయితే ఇంతలో మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పార్టీలోకి ఎంట్రీ ఇచ్చారు. దీంతో అధికారికి ప్రాధాన్యం తగ్గుతూ వచ్చింది. అభిషేక్ బెనర్జీ పెత్తనం పెరగడం.. మమతా బెనర్జీ ఆయనకే ప్రాధాన్యం ఇస్తుండడంతో సువేందూ అధికారి వ్యతిరేకించడం ప్రారంభించారు. ఇంతలో శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అందుకే 2020 చివర్లో టీఎంసీలు వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీని సవాల్ చేస్తూ నందిగ్రామ్ నియోజకవర్గం లో ఆమెపై పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గెలిచారు సువేందూ అధికారి. కానీ ఆ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాకపోవడంతో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. ఇప్పుడు భవానీపురం నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీని ఓడించడంతో రికార్డు సృష్టించారు. బిజెపి ఆయన సత్తాను గుర్తించి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది.

# కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌలతాబాద్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ శాసనసభ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు. ప్రతి గ్రామంలో చిన్న సమస్యలు, బేదాభిప్రాయాలు ఉంటాయని, అవన్నీ పక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా ఉండాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని చాలామంది నాయకులు కలలు కన్నారని అన్నారు. కానీ వివిధ కారణాల చేత పలుమార్లు వాయిదాపడుతూ వచ్చిందని వ్యాఖ్యానించారు .నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో తలపెట్టిన పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.



ఆనాడు చదువుకోవడానికి కొడంగల్ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అందరూ కొడంగల్ వచ్చేలా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని అన్నారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌కు కూడా సూత్రప్రాయంగా అనుమతులు తెచ్చుకున్నామని అన్నారు. ఇక్కడ అపారమైన సున్నపురాయి ఉందని తెలిపారు. టేకులగోడు ప్రాంతంలో పెద్ద ఎత్తున సిమెంట్ పరిశ్రమకు అన్ని అనుమతులు ఇచ్చామని అన్నారు. రాబోయే ఆరేళ్లలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణం జరిగితే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. పెద్ద ఇండస్ట్రియల్ పార్కును లగచర్ల దగ్గర నిర్మిస్తున్నట్టు చెప్పారు. కోస్గి నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 300 అడుగుల రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు.

# తమిళనాట మరో ట్విస్టు

తెరదించుతూ టీవీకేకు వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం తో పాటు దళిత సామాజిక వర్గ ప్రతినిధిగా ఉన్న విసి కూడా మద్దతు ప్రకటించాయి. రాష్ట్రంలో నెలకొన్న సంక్షోభాన్ని తెరదించుతూ.. సుస్థిరమైన లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మద్దతు తెలిపిన పార్టీలు ప్రకటించాయి. తాజా మద్దతుతో విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ను దాటేశారు.

**రెండుసార్లు గవర్నర్ ను కలవగా..**

ఇప్పటివరకు రెండు సార్లు గవర్నర్ ను కలిశారు విజయ్. ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అయితే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లేఖలతో రావాలని గవర్నర్ సూచించారు. అయితే కేవలం ఐదుగురు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రమే టీవీ కేకు మద్దతు తెలిపారు. దీంతో విజయ్ బలం 112 తో ఆగిపోయింది. ఈ పరిణామాల క్రమంలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది తమిళనాడులో. అయితే విపక్షాలను కలుపుకెళ్లడంలో విజయ్ విఫలమైనట్లు విమర్శలు వచ్చాయి. విజయ్ సంప్రదింపుల తీరుపై విసికె పార్టీ అధినేత తిరుమా వలవన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే చివరికి రాజకీయ వ్యూహకర్తల జోక్యంతో ఆయన సైతం మెత్తబడ్డారు. విజయ్ కు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో పాటు డిఎంకె కూటమిలోని మిత్రపక్షాలన్నీ విజయ్ వైపు నిలబడడం విశేషం. అన్నా డీఎంకే నేతృత్వంలోని బిజెపి కూటమి అధికారంలో రాకుండా అడ్డుకునేందుకు గాను ఈ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చినట్లు స్పష్టమౌతోంది.

**మిత్రపక్షాలకు స్టాలిన్ గ్రీన్ సిగ్నల్**

ఈ మొత్తం పరిణామం వెనుక మాజీ సీఎం స్టాలిన్ వ్యూహం ఉన్నట్లు స్పష్టమవుతోంది. విజయ్ సీఎం అయ్యేందుకు స్టాలిన్ మౌన సమ్మతం తెలిపినట్లు తమిళనాడు పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది. ఆయన రాజకీయ చాణుక్యం చాటినట్లు కూడా స్పష్టమవుతోంది. ఎట్టి పరిస్థితుల్లో బిజెపి ప్రమేయం లేని ప్రభుత్వం రావాలని స్టాలిన్ గట్టిగా భావించారు. అందుకు ప్రత్యామ్నాయ శక్తి కి బాటలు వేయడమే ఉత్తమమని భావించిన స్టాలిన్ విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటుకు పరోక్షంగా సహకరించారు. తన మిత్రపక్షాలకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ద్రవిడ పార్టీల ఆధిపత్య రాజకీయాలకు చెక్ పెడుతూ విజయ్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ప్రస్తుతం ఉన్న బలం ప్రకారం విజయ్ గవర్నర్ ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి కోరనున్నారు. వామపక్షాలు, వీసికే, కాంగ్రెస్ పార్టీల ఐక్యతతో టీవీ కే సర్కార్ నిలబడనుంది. అయితే ఇది మూన్నాళ్ళ ముచ్చటగా మిగిలి పోతుందా? లేదా అన్నది చూడాలి. తప్పకుండా టీవీ కే సర్కార్ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవడం ఖాయమని తెలుస్తోంది.

# డ్వాక్రా మహిళలకు గుడ్ న్యూస్!

వడ్డీ ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుందని తేల్చి చెప్పారు. కేవలం ఈ వడ్డీ చెల్లింపులకు గాను రాష్ట్ర ప్రభుత్వం 2500 కోట్ల రూపాయలు ప్రతి ఏటా ఖర్చు చేస్తున్న విషయాన్ని కూడా గుర్తు చేశారు మంత్రి సీతక్క. నిజంగా ఇది మహిళా సంఘాల సభ్యులకు శుభవార్తే.

కోటి మందికి పైగా సభ్యులకు ప్రయోజనం.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి మందికి పైగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు ఉంటారు. అయితే వారిని తమ కాళ్లపై తాము నిలబడడమే కాకుండా.. వారి కుటుంబాల్లో కూడా ఆర్థిక వెలుగులు నింపేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటివరకు డ్వాక్రా సంఘాల సభ్యుల రుణపరిమితి గరిష్టంగా ఐదు లక్షల రూపాయల వరకు ఉండేది. కానీ దానిని రేవంత్ సర్కార్ పది లక్షల రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బ్యాంకు రుణ ప్రణాళికను ఆవిష్కరించే క్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారు మంత్రి సీతక్క.

**వచ్చిన విన్నపాలతోనే..**

సాధారణంగా డ్వాక్రా సంఘాల సభ్యులకు తక్కువ వడ్డీతో రుణాలను అందిస్తూ వస్తుంటారు. సభ్యులు రుణ వాయిదాల పద్ధతిలో చెల్లిస్తుంటారు. అయితే ప్రస్తుతం కుటుంబ అవసరాలు పెరిగాయి. ఆపై చాలామంది మహిళలు స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి పెట్టారు. అందుకుగాను కొంత మొత్తం పెట్టుబడి పెంచాలని కోరుతూ వచ్చారు. ఈ పరిస్థితుల్లోనే తెలంగాణ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే వడ్డీ విషయంలో ప్రభుత్వం చెల్లించేందుకు ముందుకు రావడానికి డ్వాక్రా సంఘాల సభ్యులు ఆహ్వానిస్తున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఇంటర్ బోర్డు రద్దు!

(మొదటి పేజీ తరువాయి)

అందులో భాగంగా ఇంటర్ బోర్డు రద్దు చేయాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇంటర్ను ఇకనుంచి పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు సమాచారం. విద్యాశాఖ నిపుణులతో చర్చించిన తరువాత ఈ నిర్ణయానికి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ నిర్ణయం పై అనేక రకాల అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దూకుడుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**నేరుగా సీఎం నిర్ణయం..**

సాధారణంగా ఇంటర్ అంటే 11, 12 తరగతులు. దీనికి గాను ఇంటర్ బోర్డు స్వతంత్రంగా పర్యవేక్షిస్తూ వస్తోంది. అయితే ఇప్పుడు పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం విశేషం. ప్రస్తుతం తెలంగాణలో విద్యాశాఖ మంత్రి అంటూ ప్రత్యేకంగా లేరు. సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతలను చూస్తున్నారు. ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో బృందం ఈ ప్రతిపాదనలు చేయగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా ఈ నిర్ణయాన్ని ఇంతవరకు ప్రకటించలేదు. కానీ అందుకు సంబంధించిన కసరత్తు మాత్రం మొదలైనట్లు తెలుస్తోంది. అయితే ఇంటర్ బోర్డు రద్దు చేస్తారన్న విషయం అదే బోర్డు అధికారులకు తెలియక పోవడం మాత్రం విశేషం.

**అడ్మిషన్ల ప్రక్రియ వాయిదా..**

ఇంటర్ బోర్డు రద్దు ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలోనే అడ్మిషన్ల ప్రక్రియను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈనెల 8 నుంచి ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం కావాలి. అయితే వాయిదా వేస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇంటర్ బోర్డు రద్దు అయితే ఇకనుంచి 11, 12 తరగతులు సైతం పాఠశాల విద్యా శాఖలో విలీనం అవుతాయి. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభానికి ఇంకా 25 రోజులు మాత్రమే గడువు ఉంది. అయితే అటు ఇంటర్ బోర్డు, ఇటు పాఠశాల విద్యాశాఖలో వేరువేరు చట్టాలు అమల్లో ఉన్నాయి. వాటికి సవరించేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసిన నేపథ్యంలో ఈ ఆర్డినెన్స్ జారీకి అవకాశం ఉంది. ప్రతి రాష్ట్రంలో పదో తరగతి, ఇంటర్ ఒక్కటే బోర్డులో ఉండాలని కేంద్ర ప్రభుత్వం గతంలో సూచనలు చేసింది. ఇదే అమలయితే ప్రభుత్వ జూనియర్ కాలేజీలు సైతం పాఠశాల విద్యా శాఖ పరిధిలోకి వెళ్తాయి.

# జగన్‌కు పని చేయను.!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు వ్యూహకర్తలను నియమించుకుం టున్నా యి. అయితే ప్రశాంత్ కిషోర్ వచ్చిన తరువాత వ్యూహకర్తల శకం ప్రారంభం అయింది. 2014లో నరేంద్ర మోడీకి వ్యూహకర్తగా వ్యవహరించారు ప్రశాంత్ కిషోర్. తరువాత నితీష్ కుమార్, మమతా బెనర్జీ, జగన్మోహన్ రెడ్డి, అరవింద్ కేజ్రీవాల్.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామందికి వ్యూహకర్తగా వ్యవహరించారు ప్రశాంత్ కిషోర్. అయితే ఆయన ఫెయిల్యూర్స్ కంటే సక్సెస్ శాతాన్ని సాధించారు. కానీ స్వరాష్ట్రంలో ఆయన నేరుగా రాజకీయ బరిలో దిగితే వ్యూహాలు పనిచేయలేదు. అందుకే తిరిగి రాజకీయ వ్యూహకర్తగా ఆయన అవతారం ఎత్తారు. అయితే ఏపీలో జగన్మోహన్ రెడ్డికి మరోసారి వ్యూహకర్తగా పని చేయనని తేల్చి చెప్పారు. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ కు సలహాలు సూచనలు అందించారు. అక్కడ ఆయన గెలవడంతో మరోసారి ప్రశాంత్ కిషోర్ యాక్టివ్ అయ్యారు. ఈ క్రమంలో వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు.



**ఓ తెలుగు ఛానల్ ఇంటర్వ్యూలో..**

తాజాగా తెలుగు ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్మోహన్ రెడ్డి విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు ప్రశాంత్ కిషోర్. ఎవరి నుంచి అయినా ప్రయోజనం పొందితే కృతజ్ఞత చూపించుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. జగన్మోహన్ రెడ్డిలో అటువంటి కృతజ్ఞతలు లేదన్నారు. ఆయన గెలుపు కోసం కృషిచేసిన దాదాపు అందరూ దూరమైన విషయాన్ని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి కోసం సుదీర్ఘకాలం షర్మిల పాదయాత్ర చేశారని.. ఆ పార్టీ కోసం చాలా విధాలుగా కృషి చేసిన వైనాన్ని గుర్తు చేశారు. తల్లి విజయమ్మతో పాటు చెల్లెలు షర్మిలను దూరం పెట్టడాన్ని తప్పుపట్టారు. వారిని వీధిన పడేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ జగన్మోహన్ రెడ్డి లాంటి కృతజ్ఞతలు లేని వ్యక్తికి మరోసారి రాజకీయ వ్యూహ కర్తగా సేవలు అందించడానికి తాను సిద్ధంగా లేనని తేల్చి చెప్పారు.

**సరిగ్గా ఈ సమయంలోనే..**

తమిళనాడు టీవీ కే పార్టీ విజయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రెడిట్ కోసం ఆరాటపడుతోంది. అదే సమయంలో ఆ పార్టీకి సేవలందించిన ప్రశాంత్ కిషోర్ ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి చేసిన వ్యాఖ్యలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందుల్లో పెడుతున్నాయి. పైగా ప్రశాంత్ కిషోర్ జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని బయటపెడుతున్నారు. ఇది కాస్త ఆయనతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరమే. ఇప్పటికే ఒకప్పటి సన్నిహితుల నుంచి తీవ్ర రకాల వ్యాఖ్యలు ఎదురవుతున్నాయి జగన్మోహన్ రెడ్డికి. ఇప్పుడు ఏకంగా ఒకప్పటి వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ రంగంలోకి దిగారు. జగన్మోహన్ రెడ్డితో పని చేయను గాక.. ఆయన వ్యక్తిత్వం మంచిది కాదంటూ నేరుగా మీడియాలకు ఇంటర్వ్యూలు ఇవ్వడం మాత్రం సంచలనంగా మారింది. అయితే ఇంతలా జగన్మోహన్ రెడ్డి పై ప్రశాంత్ కిషోర్ కోపం పెంచుకోవడానికి కారణం ఏమిటి అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఆర్థికపరమైన లావాదేవీలతో పాటు గౌరవం ఇచ్చిపుచ్చుకోవడంలో ప్రశాంత్ కిషోర్ కు ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనట్లు తెలుస్తోంది. 2019లో జగన్ గెలిచిన తర్వాత ప్రశాంత్ కిషోర్ కు పట్టించుకోకపోవడం వల్లే ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

# మహానాడుకు చురుగ్గా ఏర్పాట్లు!

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 2200 ఎకరాల సుదీర్ఘ విస్తీర్ణంలో మహానాడు వేదికను ఏర్పాటు చేశారు. పగలు రాత్రి అక్కడ చదును చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయి. తొలిసారిగా నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహిస్తుండడంతో ఆ జిల్లా నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులతో పాటు కీలక నేతలు సమన్వయంతో వ్యవహరిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**లక్షలాదిగా తరలి రానున్న టిడిపి శ్రేణులు..**

టిడిపి అధినేత చంద్రబాబుతో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నేతృత్వంలో మహానాడు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు లక్షలాదిగా తరలిరానున్నాయి. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ఆది నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టు ఎక్కువ. కానీ మొన్నటి ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించింది. ప్రస్తుతం ఆ జిల్లా నుంచి మంత్రులుగా నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. మరో కీలక నేత వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా ఉన్నారు.. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సైతం దూకుడుగా ఉంటారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లాంటి సీనియర్ నేత కూడా ఉన్నారు ఆ జిల్లాలో. అయితే నేతలంతా సమన్వయంతో వ్యవహరిస్తూ మహానాడు ఏర్పాట్లను ముందుకు తీసుకెళుతున్నారు

**మూడంచెల భద్రత..**

మరోవైపు మహానాడుకు మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తోంది పోలీస్ శాఖ. గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి పర్యవేక్షణలో ఎస్పీ అజితా వెజెండ్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు దశల్లో భద్రత కల్పించనున్నారు. మొదటి దశలోనే సెక్టార్లవారీగా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. అదనపు బలగాల ను సమన్వయం చేసుకోనున్నారు. సభా ప్రాంగణం తో పాటు పార్కింగ్ జోన్ల వద్ద లైవ్ డ్రోన్లు ఏర్పాటు చేస్తున్నారు. పర్యవేక్షణకు గాను రియల్ టైం వ్యవస్థను బలోపేతం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా వచ్చే టిడిపి శ్రేణుల కోసం వసతి కోసం ఇప్పటికే లాడ్జిలతో పాటు ఫామ్ హౌస్ లను బుక్ చేశారు. మూడు రోజులపాటు నెల్లూరు నగరం తో పాటు పరిసర పట్టణాల్లో టిడిపి నేతలు బస చేయనున్నారు. తొలి రెండు రోజులు 25వేల మంది టీడీపీ ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉంది. చివరి రోజు మాత్రం ఏడు లక్షల మంది హాజరవుతారని ఒక అంచనా ఉంది. అందుకు తగ్గట్టు ఏర్పాటు చేస్తున్నారు.



# విశాఖ సరికొత్త రికార్డు!

అనిపించుకుంది. సరికొత్త జిడిపితో సత్తా చాటింది విశాఖ. కూటమి వచ్చిన తర్వాత పరిశ్రమల ఏర్పాటుతో పాటు అంతర్జాతీయ సంస్థలు వెల్లువలా వస్తున్నాయి. పారిశ్రామిక, ఐటీ సంస్థలు పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. పెట్టుబడులు కూడా భారీగా వస్తుండడంతో ఏపీలో పారిశ్రామిక కళ కనిపిస్తోంది. తాజాగా లక్ష 61 కోట్ల జిడిపితో విశాఖ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక విడుదల చేసింది. అందులో ఆసక్తికర అంశాలు వెలుగు చూసాయి.. ప్రధానంగా స్వర్ణాంధ్ర 2047 దార్శనికత అమలుకు సంబంధించి సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఆదాయం పెంచుకునేందుకు..**

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునేందుకు వీలుగా కొన్ని రకాల వ్యూహాలు అమలు చేస్తోంది ప్రభుత్వం. 2047 విజన్ కింద కొన్ని రకాల లక్ష్యాలను కూడా నిర్దేశించింది. 2004 నాటికి రాష్ట్ర జిఎస్టిపిని రూ.308 లక్షల కోట్లకు... తలసరి ఆదాయాన్ని 55 లక్షల రూపాయలకు చేర్చాలన్న లక్ష్యంతో పని చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. పది సూత్రాల మిషన్ పేరుతో ఈ లక్ష్యాలను అందుకునే పనిలో పడింది. ఇందుకుగాను 651 కీలక పనితీరు సూచికలతో కూడిన సమగ్ర డాష్ బోర్డును రూపొందించారు. దీని ద్వారానే జిల్లాల పురోగతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వచ్చారు. ప్రస్తుతం కలెక్టర్ల సదస్సులో నివేదికలను బయటపెట్టారు.

లి ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం 17.62 లక్షల కోట్ల జిఎస్టిపితో 10.75% వృద్ధిని నమోదు చేసింది. దేశ సగటుతో పోలిస్తే ఇది గణనీయమైన పురోగతి. ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లో 7.83 వృద్ధిని నమోదు చేయగలిగింది రాష్ట్రం. ప్రధానంగా చేపల పెంపకానికి సంబంధించిన రంగం 19.07 వృద్ధితో అత్యుత్తమ పనితీరును కనబరిచింది. నిర్మాణరంగం 13.05, కమ్యూనికేషన్ రంగం 17.05, బ్యాంకింగ్ తో పాటు బీమా 15.45 వృద్ధిని సాధించాయి. పరిశ్రమల రంగం మొత్తం మీద 9.53, సేవల రంగం 12.94 శాతం వృద్ధిని నమోదు చేశాయి. జిల్లాల వారీగా పరిశీలిస్తే బాపట్ల జిల్లా 19.19 వృద్ధితో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబడింది. విశాఖ జిల్లా లక్ష 61 కోట్ల జిడిపితో రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా నిలిచింది. తలసరి ఆదాయంలో ఏకంగా 6.58 లక్షల రూపాయలతో మొదటి స్థానం దక్కించుకుంది. ఆ తరువాత స్థానాల్లో ఎన్టీఆర్, కృష్ణా, తిరుపతి, ఏలూరు జిల్లాలు నిలిచాయి. మరోవైపు అన్నమయ్య జిల్లా మైనస్ 1.35 ప్రతికూల వృద్ధిని నమోదు చేయడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖను మినహాయిస్తే మిగతా ఉత్తరాంధ్ర జిల్లాలు.. ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు తక్కువ తలసరి ఆదాయాన్ని పొందడం విశేషం.

# చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో ఫైర్ అలర్ట్

## అప్రమత్తతే ప్రాణ రక్షణ కవచం: జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి

**చిత్తూరు, మే 8:** అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో చిత్తూరు జిల్లా ప్రధాన ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం "ఫైర్ అవేర్‌నెస్ వీక్" కార్యక్రమం నిర్వహించారు. అపోలో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, రోగులను సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి, అగ్నిమాపక పరికరాలను ఎలా వినియోగించాలి వంటి అంశాలపై సిబ్బందితో మాక్ ఫైర్ డ్రిల్ నిర్వహించారు. ఫైర్ అవేర్‌నెస్ వీక్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఫైర్ ఆఫీసర్ సి.పెద్దిరెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణలో ముందస్తు జాగ్రత్తలే కీలకమన్నారు. ప్రతి సంస్థలో ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండటంతో పాటు వాటి వినియోగంపై సిబ్బందికి తరచూ శిక్షణ ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా స్పందిస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో అగ్నిప్రమాదం సంభవించినట్లుగా ఊహించి రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అగ్నిమాపక పరికరాల వినియోగం, అత్యవసర అలారమ్ వ్యవస్థల పనితీరు వంటి అంశాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే ఎలాంటి సమాచారం అందించాలి, సిబ్బంది ఎలా సమన్వయంతో పనిచేయాలి, రోగులు, సహాయకులను ఎలా బయటకు తరలించాలి వంటి అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్లు, గ్యాస్ లీకేజీలు, నిర్లక్ష్యంగా వదిలే ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులు వంటి ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అగ్నిప్రమాదాల సమయంలో భయాందోళనలకు గురికాకుండా సమయస్ఫూర్తితో స్పందిస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.ఉషశ్రీ, అపోలో నాలెడ్జ్ సిటీ యూనిట్ హెడ్ ఎస్.బాలరాజ్, అపోలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి., డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి డాక్టర్ అనీల్‌కుమార్, ఎల్.శ్రీవాణి, ఎఐఎంఎస్ఆర్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, సెక్యూరిటీ ఆఫీసర్ పార్థసారధి, ఫైర్ సూపర్వైజర్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తులకు విస్తృత వసతి సౌకర్యాలు

**తిరుమల, 2026 మే 08:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతిరోజూ ప్రపంచ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తిరుమలకు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం తదితర సదుపాయాలను కల్పిస్తోంది. భక్తులు దర్శనానికి ముందు స్నానమాచరించి పవిత్రంగా స్వామివారి దర్శనానికి వెళ్లడం ఆనవాయితీ కావడంతో, భక్తుల ఆచారాలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల, తిరుపతిలో అనేక వసతి గదులు మరియు యాత్రికుల వసతి సముదాయాలను టీటీడీ నిర్మించింది. తిరుమలలో వసతి గదులు పొందదలచిన భక్తులు సీఆర్వో జనరల్ కౌంటరులో ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తదితర వివరాలను నమోదు చేసుకోవాలి. అనంతరం కేటాయించబడిన గది నంబరు, ఆ ప్రాంత వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు పంపబడతాయి. భక్తులు సంబంధిత ఉప విచారణ కార్యాలయంలో యూపీఐ/కార్డు ద్వారా చెల్లింపు చేసి గదిని పొందవచ్చు. రుమలలో స్థలాభావం కారణంగా 7800 వసతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నందున, కుటుంబాలతో వచ్చిన భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఒంటరి మరియు అవివాహిత స్త్రీ, పురుష జంటలకు గదుల కేటాయించబడవు. వసతి గదులు లభించని భక్తుల కోసం టీటీడీ తిరుమలలో ఐదు యాత్రికుల వసతి సముదాయాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలలో భక్తులు ఆధార్ కార్డు, ఫోన్ నంబరు నమోదు చేసి ఉచిత లాకర్లు మరియు ఇతర సౌకర్యాలను పొందవచ్చు.

**పీఏసీ-1**

సీఆర్వో సమీపంలోని గోవర్ధన్ సత్రం ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో 4 హాళ్లు, 1256 లాకర్లు ఉన్నాయి. ప్రస్తుతం పునరుద్ధరణ పనుల కారణంగా 870 లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్నప్రసాదం సౌకర్యం కలదు.

**పీఏసీ-2 (మాధవ నిలయం)**

బాలాజీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో 12 హాళ్లు, 3300 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రం, విశ్రాంతి సదుపాయాలు కల్పించబడ్డాయి.

**పీఏసీ-3**

జీఎన్సీ టోల్ గేట్ నుండి రాంభగీచా బస్ స్టాండ్కు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డులో ఉన్న ఈ భవనంలో 9 హాళ్లు, 1420 లాకర్లు ఉన్నాయి. తలనీలాలు సమర్పించే సదుపాయం మరియు విశ్రాంతి సౌకర్యం కలదు.

**(పద్మనాభ నిలయం)**

బాలాజీ బస్ స్టాండ్ లోపల ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో 3 హాళ్లు, 960 లాకర్లు ఉన్నాయి. ఇక్కడ విశ్రాంతి, లాకర్, స్నాన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

**పీఏసీ-5 (వేంకటాద్రి నిలయం)**

భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ ఆధునిక సముదాయాన్ని 2025 సెప్టెంబర్ 25న భారత గౌరవ ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. జ=ా వెనుక భాగంలో ఉన్న ఈ భవనంలో 16 హాళ్లు, 2400 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పణ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

**భక్తులకు అందుబాటులో 9336 ఉచిత లాకర్లు**

తిరుమలలోని ఈ ఐదు యాత్రికుల వసతి సముదాయాలన్నింటిలో కలిపి మొత్తం 9336 లాకర్లు భక్తులకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. భక్తులు తమ విలువైన వస్తువులను భద్రపరచుకోవడానికి వీటిని వినియోగించుకోవచ్చు. ఈ కేంద్రాలలో ఉచిత వేడి నీటి స్నాన గదులు, మరుగుదొడ్లు, చాపలు, రగ్గులు, అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులు లాకర్లు ఖాళీ చేసి, తీసుకున్న చాపలు, రగ్గులు తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. భక్తులు ఈ యాత్రికుల వసతి సముదాయాలను వినియోగించుకుని స్వామివారి దర్శనాన్ని సుఖసంతోషాలతో పూర్తి చేసుకోవాలని, దర్శనం అనంతరం గదులు మరియు లాకర్లు వెంటనే ఖాళీ చేసి ఇతర భక్తులకు కూడా అవకాశం కల్పించాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# మైనర్ బాలిక చర్చి పాస్టర్ అత్యాచారం.. గర్భం దాల్చిన బాలిక

ఏలూరుద: ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం కళ్లచెరువులో బాలికపై చర్చి పాస్టర్ అత్యాచారం చేసిన ఘటన బయటపడింది. గ్రామంలో చర్చి పాస్టర్గా పనిచేస్తున్న చౌటపల్లి రాంబాబు (42), గత కొంతకాలంగా మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడుతున్నాడు. మోతాదుకు మించి బాలికతో గర్భనిరోధక మాత్రలు మింగించాడు. బాలిక తీవ్ర రక్తస్రావంతో అనారోగ్యం పాలైయింది. తల్లిదండ్రులు బాలికను వైద్యం నిమిత్తం ఏలూరు తరలించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు చర్చి పాస్టర్ రాంబాబును అదుపులోకి తీసుకున్నారు.




క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4

శనివారం

9-5-2026

## ఎడిటోరియల్



ఏటా దేశంలో ధాన్యం కొనుగోళ్లు అన్నది ఓ పజిల్‌గా మారింది. పెద్ద ఎత్తున ధాన్యం కొంటున్నామని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రకటిస్తుంటాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అది కానరావడం లేదు. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే ధాన్యం కొనండి అని రైతులు లబోదిబోమంటున్నారు. అయినా కొనుగోళ్లు పెద్ద ఎత్తున ఎక్కడా కానరావడం లేదు. దీనికితోడు అకాల వర్షాం రైతుల నెత్తిన పిడుగు పడేసింది. ఇటీవలి అకాల వర్షం నిండా ముంచింది. అన్నదాత రెక్కలకష్టాన్ని నీళ్లపాల్జేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలుప్రాంతాల్లో పడిన వర్షం దాటికి, మార్కెట్ యార్డుల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. పలు గ్రామాల్లో తీవ్రమైన గాలులతో అకాల వర్షం కురవడంతో మంథని మార్కెట్ యార్డుతోపాటు ఆయా మండలాల్లోని వ్యవసాయ ధాన్యమంతా మట్టిలో కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పదిహేను రోజుల కిందటే కోతలు కోసి, ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి కొనుగోళ్ల కోసం పడిగాపులు పడుతున్న తరుణంలో కోలుకోలేని దెబ్బతీసింది. కొనుగోళ్లు వేగంగా చేస్తే తమ ధాన్యం తడిసేది కాదని కుప్పల చుట్టూ వర్షం నీటిని చూపిస్తూ రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. తడిసిన ధాన్యాన్ని మంత్రులు, అధికారులు పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. అసలు ధాన్యమే కొనడం లేదని తెలంగాణలో బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మక్కల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల రైతులు కుప్పలమీదే ప్రాణాలు వదిలిన ఘటనలు చూస్తున్నాం. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందన్నారు. ఎపిలో కూడా ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని మంత్రి అచ్చన్నాయుడు చెబుతున్నారు. మరి లోపం ఎక్కడో తెలియడం లేదు. కేంద్రం కూడా దేశంలో ఏయే పంటలు పండుతున్నాయో, వాటిని ప్రజలకు చేర్చడమెలా అన్నది ఆలోచన చేయడం లేదు. పంటలు బాగానే

## ధాన్యం కొనుగోళ్లలో దబాయింపులు !

పండుతున్నాయి. గోదాముల్లో ఫుల్లుగా ఉంటున్నాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడం లేదు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించి పరిష్కరించే చిత్తశుద్ధి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో కానరావడం లేదు. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్‌పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాల్లో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగ దారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు? మధ్యలో ఉన్న కొద్ది మంది దళారులు మాత్రమే. పంజాబ్, హర్యానాల్లో గోధుమలు బాగా పండిస్తారు. గోధుమల ధర తగ్గితే సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్‌పీ కంటే తక్కువగానే ఉంది. గత సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024-25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరి స్తుంటారు. దేశంలో ప్రతి పంట పరిస్థితి ఇలాగే ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, మక్క రైతులు నాన కష్టాలు పడుతున్నారు. దీనికంతటికి కొనుగోలు విధానాలు, మద్దతు ధరల విధానాలు సక్రమంగా లేకపోవడమే అని గుర్తించాలి. దీనిని సంస్కరిస్తే తప్ప రైతులకు, వినోగదారులకు మనశ్శాంతి ఉండదు.

**వేకువజామున నిదురలేచి, కిటికీ అద్దానికి**
**అవతల వెలుతురు పరచుకుంటున్న తొలి**
**కిరణాలను చూసినప్పుడు మనసులో ఎంత**
**వింత అనుభూతి కలుగుతుందో కదా!**
**పక్షులు కిలకిలమని పాడుతున్నాయి, చెట్ల**
**ఆకులు గాలికి మెల్లగా వూగుతున్నాయి,**
**ఆకాశం నారింజ రంగులో నవ్వుతోంది.**
**ఒక్క క్షణం పాటు అన్నీ మర్చిపోయి**
**మనసు నిర్మలంగా తేలిపోతుంది. అప్పుడు**
**లోపలనుండి ఒక మాట మెల్లగా**
**వినిపిస్తుంది "జీవితం అంటే ఇదే కదా..."**

మనిషి జన్మించినది మొదలు చనిపోయే వరకు ఎన్నో పాత్రలు పోషిస్తాడు. కొడుకుగా, కూతురుగా, తల్లిదండ్రులుగా, స్నేహితుడుగా, భార్యగా, భర్తగా ప్రతి పాత్రలోనూ ఒక బాధ్యత, ఒక ప్రేమ, ఒక నిబద్ధత దాగి ఉంటాయి. కానీ ఈ యాంత్రిక పరుగు పందెంలో మనం తరచుగా మరచిపోయేది ఏమిటంటే జీవితం అంటే కేవలం బాధ్యతలు మాత్రమే కాదు; జీవితం అని అంటారు. వ్యక్తిగత స్వేచ్ఛ ఖచ్చితంగా అవసరమే. కానీ అనుబంధాలు లేని జీవితం ఒక ఎడారి వంటిది అది చూడటానికి విస్తారంగా ఉండవచ్చు, కానీ అక్కడ సేదతీరడానికి నీడ ఇచ్చే ఒక్క చెట్టు కూడా ఉండదు.

తండ్రి మనల్ని ప్రేమగా పేరు పెట్టి పిలిచినప్పుడు కలిగే అనుభూతి, అమ్మమ్మ ఒడిలో పడుకుని కథలు విన్న రాత్రులు, బడిలో స్నేహితులతో కలిసి ఒకే క్యారేజీలో అన్నం పంచుకుని తిన్న క్షణాలు ఇవి కేవలం జ్ఞాపకాలు మాత్రమే కాదు, అవి మన ఆత్మను పోషించే అమృత గుళికలు. మనిషి ఎంత ఎదిగినా, ఆకాశమంత సంపదను పోగుచేసినా, ఒంటరిగా చీకటిలో కూర్చున్నప్పుడు మనసు ఏ దిక్కు చూస్తుందంటే తనని ప్రేమించే, తన కోసం ఆరాటపడే ఒక మనిషి వైపే చూస్తుంది. ఒక వృద్ధాశ్రమంలో ఉండే పెద్దాయన ఒకసారి కన్నీళ్లతో చెప్పాడు. నా జీవితంలో అన్నీ సాధించాను. పెద్ద ఇల్లు కట్టాను, విదేశాల్లో తిరిగాను, బ్యాంక్ బ్యాలెన్స్ ఉంది. కానీ సాయంత్రం ఇంటికి వెళ్ళినప్పుడు నన్ను పలకరించి, ఒక గ్లాసు మంచినీళ్లు ఇచ్చే గొంతు లేకపోతే ఆ సాఫల్యం అంతా బూడిదతో సమానం. ఆ మాటలు జీవితపు మౌలిక సత్యాన్ని బోధిస్తాయి మనుషులు, వారి మధ్య ఉండే అనుబంధాలే ఎదుటివారిని ప్రేమించడం, ఈ క్షణంలో నిర్మలంగా నవ్వడం ఇవే జీవితాన్ని సార్థకం చేస్తాయి. ఒక చిన్న పాప ఆటలో మునిగిపోయినప్పుడు గమనించండి. ఆమెకు గతంలోని తప్పుల బాధ లేదు, రేపటి పరీక్షల భయం లేదు. ఆ ఆటే ఆమె ప్రపంచం, ఆ బొమ్మే ఆమె సర్వస్వం. ఆ నిష్కల్మషత, ఆ సంపూర్ణ ఉనికి అదే మనకు జీవితం నేర్పే అతిపెద్ద పాఠం. మనం కూడా ఆ పాపలాగే ప్రతి క్షణాన్ని మనస్ఫూర్తిగా జీవించడం నేర్చుకోవాలి. జీవితాన్ని ఒక నదితో పోల్చవచ్చు. నదికి రెండు తీరాలు ఉంటాయి పుట్టిన చోటు (జననం), చేరే చోటు (మరణం). కానీ నది యొక్క సౌందర్యం ఆ రెండు తీరాల్లో లేదు, ఆ మధ్యలో నిరంతరం సాగే ప్రవాహంలో ఉంది. ఎత్తైన కొండల నుండి దూకుతూ, లోతైన లోయలను దాటుతూ, దారిలో అడ్డుపడే రాళ్ళను ఢీకొంటూ, మళ్ళీ వెనక్కి తగ్గకుండా ముందుకు సాగే ఆ ప్రయాణమే నదికి ఒక గుర్తింపును ఇస్తుంది. మన జీవితం కూడా సరిగ్గా అలాగే ఉండాలి. ఈ ప్రయాణంలో మనకు తోడుగా నడిచేవారు, మనల్ని గాఢంగా ప్రేమించేవారు, మనకు కఠినమైన పాఠాలు నేర్పే శత్రువులు, మనం చేయూతనిచ్చే అభాగ్యులు వీరందరూ కలిసి మన జీవితం అనే కావ్యానికి రంగులు అద్దుతారు.

# రేపటి ఆందోళన వద్దు.. నేటి సంతోషమే ముద్దు



అంటే ప్రతి క్షణాన్నీ అనుభవించడం, ప్రతి శ్వాసలోనూ ఒక కొత్త అర్థాన్ని వెతుక్కోవడం. మనం తరచుగా సంతోషం కోసం ఎక్కడో సుదూర తీరాల్లో వెతుకుతుంటాం. కానీ నిజమైన ఆనందం మన కళ్ళ ముందే, చిన్న చిన్న విషయాల్లో దాగి ఉంటుంది. అమ్మ చేతి వంట వాసన ముక్కుకు సోకినప్పుడు కళ్ళు మూసుకుంటే ముప్పై సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోతాం. అది ఒక్క క్షణం మాత్రమే అయినా, ఆ అనుభవంలో ఒక సంపూర్ణత ఉంటుంది. వానలో తడిసిన మట్టి వాసన, పిల్లల నవ్వుల సవ్వడి, పెద్దల ఆశీర్వాద స్పర్శ ఇవి జీవితపు అద్భుత చిత్రానికి అందంగా అల్లిన నూళ్ళు. నేటి ఆధునిక కాలంలో మనం పెద్ద విజయాల కోసం నిరంతరం పరుగెడుతున్నాం. పదవులు, సంపద, పేరు, ప్రతిష్ఠ వీటిని సాధించడంలో ఉన్న సంతోషం నిజమైనదే. కానీ ఆ విజయం యొక్క అసలైన గొప్పదనం ఏమిటంటే, అది మనతో పాటు ఎంతమంది మనుషుల జీవితాలను తాకింది అనేదే ముఖ్యం. ఒక రైతు పొలంలో విత్తనం నాటినప్పుడు ఆకాశం వైపు చూసి నవ్వుతాడు ఆ నవ్వులో జీవితపు సారాంశం ఇమిడి ఉంటుంది. అతనికి తెలుసు, తన శ్రమకు ఫలం వస్తుందని. అది మాత్రమే కాదు, ఆ ఫలం ఎంతో మంది ఆకలిని తీరుస్తుందని. ఆ తృప్తి ముందు ఏ పదవీ సాటిరాదు. జీవితం అంటే కేవలం పూలబాట కాదు. ముళ్ళు కూడా అందులో భాగమే. నష్టాలు, నిరాశలు, విఫలతలు ఇవన్నీ జీవితంలో అంతర్భాగాలే. ఒక కుమ్మరి మట్టి పాత్రను మలచేటప్పుడు కొన్నిసార్లు పాత్ర పగిలిపోతుంది. అతడు నిరాశపడి మట్టిని వదిలిపెట్టడు. మళ్ళీ కొత్త ఉత్సాహంతో మొదలెడతాడు. ఎందుకంటే అతనికి తెలుసు, ఆ నైపుణ్యం పగిలిన పాత్రల నుండే పుట్టుకొచ్చిందని. పగిలిన ప్రతి పాత్ర అతనికి ఒక కొత్త పాఠాన్ని నేర్పుతుంది. మన జీవితాల్లో కూడా అదే జరుగుతుంది. ప్రేమలో వెన్నుదెబ్బ తిన్నప్పుడు, నమ్మిన వారు మోసం చేసినప్పుడు, ఉద్యోగం పోయినప్పుడు, ఆప్తమిత్రుడు దూరమైనప్పుడు గుండె తీవ్రంగా నొప్పిస్తుంది. కానీ ఆ నొప్పి మనల్ని బలవంతులుగా చేస్తుంది, లోతైన మనుషులుగా మలుస్తుంది. కరిగిన ఇనుమే పదునైన కత్తి అవుతుంది. అలాగే కష్టాల్లో రాటుతేలిన మనసే జీవితపు నిజమైన అందాన్ని, లోతును అర్థం చేసుకోగలుగుతుంది.

దుఃఖాన్ని చూసి భయపడకూడదు, దానిని స్వీకరించాలి. అది మనల్ని వంచించదు దానిలోంచి ఒక పాఠం, ఒక జ్ఞానం, ఒక కొత్త శక్తి పుట్టుకొస్తుంది. ఎండ తీవ్రత తెలిసిన వాడికే నీడ విలువ తెలుస్తుంది. ఆకలి బాధ అనుభవించిన వాడికే అన్నం రుచి తెలుస్తుంది. అలాగే బాధను అనుభవించిన వాడికే నిజమైన ఆనందం యొక్క విలువ తెలుస్తుంది.

ఈ తరంలో చాలామంది యువతీ యువకులు నేను స్వతంత్రంగా జీవించాలి, నాకంటూ ఒక స్పేస్ ఉండాలి అసలైన ఆస్తి. మనం సమాజం నుండి ఎంతో తీసుకుంటాం, మరి తిరిగి ఏమి ఇస్తున్నాం? ఎవరికైనా నిస్వార్థంగా సహాయం చేసినప్పుడు వారి కళ్ళల్లో కనిపించే ఆ మెరుపు, ఆ కృతజ్ఞత చూసినప్పుడు కలిగే సంతోషం ఆ అనుభవాన్ని ఏ భాషలోనూ వర్ణించలేం. ఒక పేద విద్యార్థికి పుస్తకాలు కొనిచ్చినప్పుడు, ఒక ముసలమ్మ బరువుగా ఉన్న సంచులను మోయడంలో సహాయం చేసినప్పుడు, మానసిక వేదనలో ఉన్న స్నేహితుని భుజం తట్టి నేనున్నా అని ధైర్యం చెప్పినప్పుడు ఆ క్షణాల్లో మన అంతరాత్మ మురిసిపోతుంది. మహాత్మా గాంధీ గారు ఒక అద్భుతమైన మాట చెప్పారు. మీ జీవితమే మీ సందేశం. మనం ప్రతి రోజూ ఇతరుల జీవితాల్లో చిన్న చిన్న మార్పులు తీసుకొస్తే, ఆ మార్పులే కాలక్రమేణా ఒక గొప్ప సామాజిక విప్లవంగా మారుతాయి. సేవ అనేది కేవలం ఒక బాధ్యత కాదు, అది మనలోని మానవత్వాన్ని మేల్కొలిపే ప్రక్రియ. పరుల కోసం బతికేవాడే అసలైన మనిషి. మనం జీవించే తీరు ఎలా ఉందంటే ఎక్కువ సమయం గతాన్ని తలచుకుని కుమిలిపోతాం లేదా భవిష్యత్తు గురించి అతిగా ఆందోళన చెందుతాం. అప్పుడు అలా జరిగివుంటే బాగుండేది లేదా రేపు ఏమవుతుందో, నా పరిస్థితి ఏమిటి? అనే ఈ రెండు ఆలోచనలు మనల్ని ఇప్పటి క్షణం నుండి దూరం చేస్తున్నాయి. మనం గతాన్ని మార్చలేం, భవిష్యత్తును ముందుగా ఊహించలేం. జీవితపు అతి పెద్ద రహస్యం ఏమిటంటే అది ఇప్పుడు జరుగుతోంది. గతం ఒక మూసివేసిన పుస్తకం, భవిష్యత్తు ఇంకా రాయని పుట. ఈ క్షణమే మనకున్న ఏకైక నిజమైన సంపద. ఈ క్షణంలో మనసారా శ్వాస తీసుకోవడం, ఈ క్షణంలో ప్రతి మలుపులోనూ ఒక కొత్త పాఠం ఉంటుంది. ఏదీ వృథా కాదు. పడిలేవడంలోనే పరుగులోని మజా తెలుస్తుంది. చివరగా, సాయంకాల వేళ అస్తమిస్తున్న సూర్యుని బంగారు వర్ణపు వెలుతురులో ప్రశాంతంగా కూర్చుని గడిచిన జీవితాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఆ పాత నవ్వులు, రాలిన కన్నీళ్ళు, పంచుకున్న ప్రేమలు, ఎదుర్కొన్న నష్టాలు, సాధించిన విజయాలు ఇవన్నీ కలిసి ఒక అద్భుతమైన చిత్రపటంలా కనిపిస్తాయి. అదే మన జీవిత చిత్రం. ఆ చిత్రంలో నలుపు రంగు (బాధ) లేకపోతే, తెలుపు రంగు (సంతోషం) యొక్క విలువ మనకు తెలిసేది కాదు. అప్పుడు మనసు మళ్ళీ అదే మాటను మరింత బలంగా అంటుంది "జీవితం అంటే ఇదే కదా..."

జీవితం అంటే కేవలం శ్వాస తీసుకోవడం కాదు, ఆ శ్వాసను ఒక అర్థవంతమైన ఉద్దేశ్యం కోసం వాడటం. ప్రతి రోజూ ఉత్సాహంగా మేల్కొనండి. స్వచ్ఛంగా ప్రేమించండి. కష్టపడి శ్రమించండి. నిస్వార్థంగా సేవ చేయండి. మనసారా నవ్వండి, అవసరమైతే కన్నీళ్ళు పెట్టుకోండి, కానీ మళ్ళీ రెట్టింపు ఉత్సాహంతో నవ్వండి. ఎందుకంటే జీవించడం వేరు, జీవితాన్ని ప్రేమించడం వేరు. ఇదే జీవితం. ఇదే దీని పరమార్థం. ఇదే పరమ సత్యం.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# కాంగ్రెస్ నేత జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి





ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్ మదిహాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని జావీద్ మరణం పార్టీకి నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు లకావత్ సైదులు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనతోనే జనగణన సులభం





## ప్రభుత్వ పథకాల రూపకల్పనకు గణాంకాలే ఆధారం

### అవగాహన ర్యాలీలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

**మంచిర్యాల మే 8 (క్రైమ్ మిర్రర్):** జనగణన-2027లో భాగంగా చేపట్టిన స్వీయ గణన విధానం ద్వారా ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునే అవకాశం కల్పించడంతో ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు నిర్వహించిన అవగాహన మారథాన్ వాక్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. "మన వివరాలు మనమే నమోదు చేద్దాం", "స్వీయ గణనతో జనగణన సులభతరం జనగణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకుని ఈ నెల 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం పాటల ద్వారా స్వీయ గణన ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో , మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంతరెడ్డి, జిల్లా ఉపగణాంక అధికారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం శాంతి యూత ర్యాలీ




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆదళిత క్రిస్టియన్ హక్కుల సాధన కోసం శాంతి యూత ర్యాలీ ని క్రైస్తవులు అందరూ కలసి విజయవంతం చేశారని సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్ అన్నారు . శుక్రవారం ఉదయం 7 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్ వరకు తెలంగాణ దళిత క్రైస్తవ హక్కుల సాధన కమిటీ ఖమ్మం జిల్లాలోని ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో ఘనముగా జరిగినది ర్యాలీ కి ముఖ్య అతిథిలు గా సిఎస్ఐ బిషప్ పద్మారావు పాల్గొని ఈ ర్యాలీ నిర్వహించడం వలన కోట్లాది మంది దళిత క్రైసవులందరకి మేలు జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దయ చేసి దళిత క్రిస్టియన్ లకు న్యాయం చేయాలని కోరారు . బౌద్ధ మతాలకు ఎస్సీ హోదా ఇచ్చినట్లు దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఏ కులం ఏ మతం మారినా లేనిది ఒక్క ఎస్సీ కులానికి క్రిస్టియన్ మతం మారితే బీసీ - సి అని ఇవ్వడం అన్యాయం అని అన్నారు ప్రభుత్వాలు రాజ్యాంగం లో చట్ట సవరణ చేయాలని కేజీ బాలకిషన్ కమీషన్ ను ద్వారా వెంటనే విచారించాలని 1952 ఆర్డినెన్స్ ను ఎస్సీ కులాల చట్ట సవరణ చేసి మార్పు చేయాలని కోరినారు దళిత క్రిస్టియన్ లకు ఎస్సీ హోదా ఇచ్చే వరకు ఆర్డినెన్స్ మార్పు చేసే వరకు పోరాటం చేస్తామని తెలిపినారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొని అందరం ఏకమై కలసి మన హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకోవాలని మాల మహానాడు వీరభద్రం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మరియు నందిపాటి మనోహర్ కేవీపీస్ ఖమ్మం జిల్లా నాయకులు ఖమ్మం జిల్లా క్రైస్తవ ముఖ్య నాయకులు చల్లగుండ్ల రమేష్ బాబు వేముల సత్యం పి జేకర్యా హనుమంతరావు పి సైమన్ నేలాల బాలస్వామి టి మధు లాజర్ నాయక్ బోడా దానియేలు టైటస్ నాయక్ డేవిడ్ చిన్ని కె ఎలీషా శ్రీనివాస్ రాధాకృష్ణ ఏర్పుల కిషోర్ సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ విశ్వం జాన్ సామ్యూల్ జంగం సుధాకర్ ఆర్.సి.యం ఫాదర్ రాజారావు ఎల్డర్ ప్రసాద్ హెబ్రోన్ ఎల్డర్ ప్రభాకర్ రావు ఖమ్మం పట్టణంలోని ముఖ్య క్రైస్తవ నాయకులు కొమ్ము బాబురావు పాల్ సంజీవ రావు పాల్ బాలస్వామి మధిర నియోజకవర్గ నాయకులు పి రాజ రత్నం ఖమ్మం నియోజక వర్గం నాయకులు జి రత్నం ప్రభు ప్రకాష్ పాలేరు నియోజకవర్గ సెక్రటరీ కె సామ్యూల్ పిన్ని కారేపల్లి మండల ప్రేమ్ సాగర్ రూరల్ మండలం పాల్ రాజ్ వేణు మోజెస్ సురేష్ అబ్రాహాము (తిరుమలాయపాలెం) జీవరత్నం (రఘునాథ పాలెం) అబ్రహాం (బోనకల్) త్యాగరాజు (కామేపల్లి) కొణిజర్ల మండలం ప్రసాద్ ఖమ్మం పట్టణ ప్రముకులు రవి కిరణ్ పల్లా కిషోర్ ఎం సంజీవరావు జాకబ్ సాల్మన్ బాబు చిరంజీవి ప్రశాంత్ నియోజక వర్గం మండలం పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు .

# పోలీసుల మెరుపు దాడులు

**దాడుల్లో అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత ముగ్గురు అరెస్టు**







**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మండల పరిధిలోని ఆకేరు వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను తిరుమలాయపాలెం పోలీసులు అరెస్టు చేశారు వారి నుంచి మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ కూచిపూడి జగదీష్ తెలిపారు. శుక్రవారం తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆకేరు వాగు వద్ద పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో ఎటువంటి మైనింగ్ అనుమతి పత్రాలు లేకుండా ఇసుక లోడ్ చేసి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అడ్డుకున్నారు బానోత్ రామకోటి పడమటి తండా సంగు వంశీ తిప్పారెడ్డి గూడెం తేజావత్ గణేష్ రేకుల తండా సిరోల్ మండలంగా గుర్తించారు ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ జగదీష్ వెల్లడించారు సీజ్ చేసిన ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు అక్రమ ఇసుక రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# యువతి వివాహానికి 10,116 అందజేసిన సర్పంచ్ కాటం వెంకటేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామా నిరుపేద కుటుంబానికి చెందిన ఓర్సు రాజు కుమార్తె వివాహానికి . దేవస్థాన చైర్మన్ ఓర్సు రాజకుమార్ ఎన్నికల వాగ్దానం మేరకు పదివేల 116 రూపాయలు అందజేసిన పెద్ద కాపర్తి సర్పంచ్ కాటశీ వెంకటేశం ఉప సర్పంచ్ ఓర్సు సైదులు ఏర్పుల నరసింహ శిరస్సు రవి ఓర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఎంపీ వంశీకృష్ణ

## లక్షెట్‌పేట్ వద్ద కొనుగోలు కేంద్రం పరిశీలన


## ప్రమాద స్థలాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖి

**మంచిర్యాల మే 8 (క్రైమ్ మిర్రర్) :** లక్షెట్‌పేట్ సమీపంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గురువారం సందర్శించారు. ఇటీవల గోడ కూలిన ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, అక్కడి పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్‌తో కలిసి కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే లారీలు, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వడ్లలో అనవసర కటింగ్లు చేయకుండా మిల్లర్లతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులకు నష్టం కలగకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.




## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


## కూకట్ పల్లి జోయాలుక్కాస్ లో ద వరల్డ్స్ ఫేవరెట్ బ్రిలియన్స్ డైమండ్ సరికొత్త జ్యువెలరీ షో



### రూ.1 లక్ష కంటే ఎక్కువ కొనుగోలు చేస్తే బంగారు నానం మీ సొంతం

### మే 8 నుండి జూన్ 24 వరకు కొనసాగుతుంది... ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్

**కూకట్ పల్లి, మే 08 (క్రైమ్ మిర్రర్) :** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, మే 8 నుండి 24, 2026 వరకు కూకట్‌పల్లిలోని కెపిహెచ్‌బి మెయిన్ రోడ్‌లో ఉన్న తమ షోరూమ్‌లో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ జ్యువెలరీలో నైపుణ్యం, సొగసు, ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా ఉంటుందని వాగ్దానం చేస్తుంది. పెళ్లి సెట్ల నుండి రోజువారీ మెరుపుల వరకు, ఈ ప్రదర్శనలో సాంప్రదాయ, ఆధునిక శైలి మేళవింపుతో కూడిన ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది షో సమయంలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' అనేది వజ్రాల యొక్క శాశ్వత ఆకర్షణకు, జ్యువెలరీ డిజైన్‌లో పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం. కూకట్‌పల్లి మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, పండుగ సీజన్‌లో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం, అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది."

ఈ సందర్భంగా, వినియోగదారులు ఎగ్జిబిషన్ వ్యవధిలో రూ.1 లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెలరీ కొనుగోలుపై ఉచిత బంగారు నాణేన్ని పొందుతారు. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును ఇస్తుంది. 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' 2026 మే 24 వరకు జోయాలుక్కాస్ కూకట్‌పల్లి షోరూమ్‌లో ప్రత్యేకంగా నిర్వహించబడుతుంది. సందర్శకులు వజ్రాల యొక్క అద్భుతమైన ప్రపంచాన్ని అన్వేషించడానికి ఆహ్వానించబడ్డారు, ఇక్కడ ప్రతి ఆభరణం విలాసం, ప్రేమ, శాశ్వత మనోజ్ఞతను తెలియజేస్తుంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శనివారం 9-5-2026

# 7వ డివిజన్ డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ లో వున్న 1200 కుటుంబాల మంచినీటి సమస్యను పరిష్కరించాలి

## వారం రోజుల్లో పరిష్కారం కాకపోతే ధర్నా - వై విక్రమ్





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ టేకులపల్లి డబుల్ బెడ్ క్వార్టర్స్ ప్రజలకు గత కొంత కాలంగా మంచి నీటి సరఫరా సరిగా కావడం లేదు అని వెంటనే వారం రోజుల్లో సమస్య పరిష్కారం చేయకపోతే ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం వద్ద బాధితులతో ధర్నా చేస్తామని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఖానాపురం హవేలీ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏడవ డివిజన్ స్థానిక సమస్యలపై పార్టీ బృందం పర్యటన చేస్తూ ప్రజా సమస్యలపై సర్వే చేయడం జరిగింది ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి వై విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ లో 1200 వందల కుటుంబాలు నివాసం వుంటున్నారు అని వారికి కనీసం త్రాగు నీరు సమస్య పరిష్కారం చేయలేకపోయారు అని విమర్శించారు రెండు మూడు రోజులకు ఒకసారి అదీ కూడా అర్ధ గంట కూడా నీళ్లు ఇవ్వలేక పోతున్నారు అని తెలిపారు ఎండలు తీవ్రంగా ఉండడంతో కనీసం ప్రజలు తాగడానికి కూడా నీళ్లు లేవని అన్నారు చాలా రోజుల నుంచి నీళ్ల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని అట్లాగే కార్పొరేషన్ అధికారులు కూడా పట్టించుకోవట్లేదు అని విమర్శించారు నిత్యవసరంలో భాగంగా నీళ్లు కూడా ముఖ్యం అని అలాంటి సౌకర్యాన్ని అందించడంలో ఖమ్మం కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. అక్కడ 1200 కుటుంబాలు వున్నా కనీసం వాళ్లకు మౌలిక వసతులు లేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు మరోవైపు మంచినీళ్ల ట్యాంకులు కూడా శుభ్రం లేక వచ్చే నీళ్లు మురికిగా రావడంతో ప్రజలు అనేక జబ్బులతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే మంచి నీళ్ల ట్యాంకులు శుభ్రం చేపించి డ్రైనేజీ సమస్య కూడా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ లో పి హెచ్ సి ఆరోగ్య కేంద్రం కూడా మూసి వేశారు అని ఆరోపించారు. తక్షణమే కమిషనర్ ఈ ప్రాంత సమస్యపై దృష్టి సారించాలి అని వై విక్రమ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే మీరా పిన్నింటి రమ్య నాయకులు ఎస్కే నాగుల మీరా బోడపట్ల సుదర్శన్ మాజీ కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు ఎర్రా గోపి జె వెంకన్న బాబు పోతురాజు వెంకట్ కత్తుల అమరావతి చిలకల వెంకటేశ్వర్లు సత్తెనపల్లి శీను తోట నాగరాజు కుర్రి వెంకటస్వామి కారుమంచి పవన్ నాయిని మురళి సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరావు, పెద్ది నాగయ్య వేదగిరి మురళి గాలి రాంబాబు ఎస్కే మునీర్ ఎస్.కె నాగుల్ మీరా గొర్రె ముచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల మే 8 (క్రైమ్ మిర్రర్):** అకాల వర్షాల కారణంగా జరిగిన ప్రమాదాల్లో మృతి చెందిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ భరోసా ఇచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్‌పేట్ తహసిల్దార్ దిలీప్ కుమార్, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి తదితర అధికారులతో కలిసి ప్రమాద స్థలాలను ఆయన పరిశీలించారు.లక్షెట్‌పేట్ మండలం కొత్తూరు కొనుగోలు కేంద్రంలో గోడ కూలి రైతులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని ఎంపీ పేర్కొన్నారు. రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా సమస్యల కారణంగా కొనుగోలు ప్రక్రియ ఆలస్యం కాకుండా లారీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కొత్తూరు కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని నెల్కి వెంకటాపూర్ గోదాముకు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అనంతరం ప్రమాదంలో మృతి చెందిన కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటేష్ కుటుంబాన్ని, గంపలపల్లి గ్రామానికి చెందిన తండ్రి,కొడుకులు తనుగుల నాగరాజు, అభిరామ్ కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.తర్వాత దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి వెళ్లిన ఎంపీ, అకాల వర్షాల ఘటనలో మృతి చెందిన నెల్కి లచ్చన్న కుటుంబాన్ని జిల్లా కలెక్టర్, తహసిల్దార్ రోహిత్ దేశ్‌పాండేతో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సినీ నటుడు శ్రీకాంత్



**కుత్బుల్లాపూర్, మే 08 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజవర్గం షాపూర్ నగర్ డివిజన్ పరిధిలో గురువారం పంబి శ్రీనివాస్ నాయి కుమారుడు వివాహానికి హాజరు కాలేకపోయినా సినీ నటుడు శ్రీకాంత్ స్వయంగా ఇంటికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సినీ నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ పంబి శ్రీనివాస్ తో నాలుగు దశాబ్దాల స్నేహ బంధాశీ కాస్త బిజీ షెడ్యూల్ ఉండడం కరణం వల్ల వివాహానికి రాలేకపోయినా అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, నవీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తమ్మర ఫంక్షన్ హాల్ ఎదుట ఘోర ప్రమాదం.. బైక్‌ను ఢీకొట్టిన కారు, యువకుడు దుర్మరణం



**అనంతగిరి, మే 08 క్రైమ్ మిర్రర్ :** తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన దుద్దిరికి యల్లయ్య వెంకట్ శీను (26) అనే వ్యక్తి తన తల్లి ని కోదాడ ఆసుపత్రి నుండి ఇంటికి తీసుకొచ్చుటకు గురువారం రాత్రి 11:30 గంటల సమయంలో తన ఫల్సర్ బండి నెం. టీఎస్-29 హెచ్-1858 పై తన ఇంటి సుందరయ్య కాలని తమ్మర బండ పాలెం వద్ద నుండి బయలుదేరి కోదాడ వెళుతుండగా మార్గమధ్యలో తమ్మర శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లేసరికి ఆ సమయంలో ఫంక్షన్ హాల్ నుండి బయటికి వస్తున్న కారు నెం. ఏపీ-39 బిఎస్-4999 గల కార్ డ్రైవర్ తన కారుని అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ దుద్దిరికి యల్లయ్య నడుపుతున్న బండిని ఢీకొట్టగా యల్లయ్య యొక్క తలకి బలమైన రక్త గాయమై అక్కడికక్కడే మృతి. మృతుని భార్య దుద్దిరికి భవాని ఫిర్యాదు మేరకు అనంతగిరి ఎస్సై ఎం. నవీన్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి: అత్తికారి మల్లేష్



**బాలానగర్, మే 08 (క్రైమ్ మిర్రర్) :** ఈ నెల 10 వ తేదీన సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్లో ప్రధాని మోది బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు అత్తికారి మల్లేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ పరధిలోని ఇందిరానగర్ లో బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సూచనలమేరకు ఈ నెల 10వ తేదీన నిర్వహించబడనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ విజయవంతం కోసం స్థానిక నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ బాలానగర్ డివిజన్ అధ్యక్షులు డా. కిరణ్ హాజరై మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవంగా చూడటానికి కారణం నరేంద్ర మోదీ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు, పారదర్శక పాలన, దేశభక్తి"అని పేర్కొన్నారు."ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, ప్రతి ఇంటికి గ్యాస్, ప్రతి రైతుకు గౌరవం, ప్రతి యువకుడికి అవకాశాలు, ప్రతి మహిళా భద్రత – ఇవన్నీ మోదీ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే నిజాయితీ గల నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. అనంతరం అత్తికారి మల్లేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు కుటుంబ పాలనను, అవినీతి రాజకీయాలను తిరస్కరించి అభివృద్ధి రాజకీయాలకు మద్దతు ఇచ్చారని తెలిపారు. దేశం బలంగా ఉండాలంటే బీజేపీ మరింత బలపడాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మోదీ బహిరంగ సభ దేశ భవిష్యత్తుకు మార్గదర్శక సభ అవుతుందని, బాలానగర్ మండలం నుండి భారీ ఎత్తున ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, సీనియర్ నాయకులు అర్జున్, సురేందర్, రాజు, విజయ్, బాలస్వామి, నాగరాజు సురేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోని అమ్ముకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్

### పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోని అమ్ముకోవాలని, దళారులకు అమ్ముకొని మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు కాలాలు కష్టపడి పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర దొడ్డు రకం వడ్లకు 2389 రూపాయలు సన్న గుడ్లకు 2389 500 రూపాయల బోనస్తో కలిపి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిన్నావా కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్, గ్రామ సర్పంచ్ రజిత నర్సింలు, కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,శశిధర్ రెడ్డి, చెన్నయ్య, మన్యం, రాజు, రఘు, నారాయణ, తిరుపతి గోపాల్ సహకార సంఘం సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో మహిళ అదృశ్యం.. భర్త ఫిర్యాదు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 08:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలో ఓ మహిళ అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మనీషా రాణా కనిపించడం లేదని ఆమె భర్త కైలాష్ కుమార్ రాణా శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, తన తండ్రి ఆరోగ్యం బాగాలేక సొంత రాష్ట్రానికి వెళ్లిన కైలాష్, శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చేసరికి తన భార్య ఇంట్లో కనిపించలేదని తెలిపాడు. ఆమె మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉందని పేర్కొన్నాడు.మనీషా రాణా చామన ఛాయ రంగులో ఉంటుందని, ఆమె ఎడమ పాదంపై నల్లటి మచ్చ ఉందని ఫిర్యాదులో వివరించారు. ఎలాగైనా తన భార్య ఆచూకీ కనుగొనాలని పోలీసులను కైలాష్ విజ్ఞప్తి చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 9-5-2026


# ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్

## సిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులపై అధికారులకు దిశానిర్దేశం

## మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మధిర పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ ఎల్.డి.ఆర్.ఎం. రూమ్ లేబర్ రూమ్ ఎమర్జెన్సీ వార్డ్ రేడియాలజీ బ్లాక్ ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు సిబ్బంది పనితీరు రోజువారీ కేసుల వివరాలు ముఖ్యమైన రిజిస్టర్లు నెలవారీ నివేదికలను ఔషధాల లభ్యత పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆనతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు ఐటిఐ భవనం ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య సంబంధిత అధికారులు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, మే 08 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గతంలో పాదయాత్ర చేసినప్పుడు రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. అదే విషయన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి, అధికారులతో మాట్లాడి పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న చెత్త, మట్టిని తొలగించడం జరుగుతుందని వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దశల వారీగా అన్ని కాలనీలలోని రోడ్లపై ఉన్న చెత్త, మట్టిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలకు తెలియచేసారు. జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఎ మల్లేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పాటుపడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్--18లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వార్డు నెంబర్ 119 కొత్వాల్‌గూడలోని సహస్ర శ్రీనివాస్ ఎన్కేజి?లవ్‌లో, శంషాబాద్ డివిజన్ గండిగూడ, ఆటోనగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం 597.44 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, ఎస్ఈ కిష్టప్ప, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు ఆర్.గణేష్‌గుప్తా, వెంకటేష్‌గౌడ్, గోపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద అలసత్వాన్ని విడాలి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సురేష్



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని ఖుదాభాక్షపల్లి గ్రామంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యాన్ని మ్యాచర్ చేసి వారం రోజులు గడుస్తున్నప్పటికి, ఇప్పటి వరకు లేబర్ ఆదుబాటులో లేరనే కారణంతో, ధాన్యం తరలించడం లేదని వారు వివరించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి దాదాపు, నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు 10 లారీల ధాన్యాన్ని మాత్రమే తరలించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులు తన ధాన్యాన్ని ఎండబెట్టే సమయంలో, వారికి మంచి నీళ్లు కాని, నీడ కోసం టెంట్లు కానీ ఇలా ఇతర సౌకర్యాలు కల్పించడంలో కూడా, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే సందర్భంలో, వారికి సంబంధించినటువంటి బస్తాలు ఇతర సామాగ్రి కూడా, ప్రభుత్వమే అందించాలని సిసిఐ కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు, మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని తరలించాలని, ఆకాల వర్షాల నుండి రైతులను నష్టపోకుండా చూడాలని వారన్నారు. వరి ధాన్యాన్ని తరలించడానికి లేబర్ తక్కువ ఉండటం వల్ల, ఒక రోజులో రెండు లారీలు మాత్రమే సవరించడంతో, మిగతా రైతులు నెలల కొద్దీ సీసీఐ కొనుగోలు కేంద్రం వద్దనే, పడిగాపుల కాస్తున్న పరిస్థితులు ఉంటున్నాయని, ఇలాంటి పరిస్థితులు ఇబ్బందులు రైతులకు కలగకుండా, తక్షణమే లేబర్ సంఖ్యను పెంచి ధాన్యాన్ని త్వరగా తరలించాలన్నారు. తరుగు పేరుతో అదనంగా కిలో దాన్యాన్ని తీసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల మాజీ మండల కార్యదర్శి కళ్లెం యాదగిరి రెడ్డి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్ల మహేందర్, ఏఐవైఎఫ్ మండల అసిస్టెంట్ సెక్రటరీ పొట్ట అశోక్, సిపిఐ గ్రామ అసిస్టెంట్ సెక్రటరీ యాట యాదగిరి, సీనియర్ నాయకులు యరాజల మహేందర్, పొట్ట గిరి, గోల్కొండ సత్తయ్య, మైలారపు గిరీష్, ఐతగోని జంగయ్య, సిరగొని వెంకటేష్ రైతులు తదితరులు పాల్గోన్నారు.

## మే 10న జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలి

### దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంతో ప్రతి కార్యకర్త పనిచేయాలి



**కోదాడ, మే 08 ( క్రైమ్ మిర్రర్ ):** ప్రధానమంత్రి దేశంలో మూడోసారి వెన్నకైన తర్వాత మొదటిసారి మే 10న హైదరాబాదుకు వస్తున్నారు. హైదరాబాదులోని పేరడే గ్రౌండ్ లో జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేష్ బాబు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ గాలి వీస్తుందని రాబోయే రోజులలో తెలంగాణలో కూడా నరేంద్ర మోడీ గాలి వీస్తాదని అన్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగే నరేంద్ర మోడీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని గుర్తు చేశారు. దేశం కోసం మోడీ- మోడీ కోసం మనం అనే నినాదంతో తెలంగాణలో బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు గాదరి పుల్లారావు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్, ఓరుగంటి పురుషోత్తం, చిలుకూరు శ్రీనివాసరావు, జల్లా జనార్దన్ రావు, భూమ శ్రీను, వాంకుడోత్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ కొండయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేసన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్





**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర మదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌లు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సచివాలయంలో కలిసి ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ--డి నుంచి బీసీ--ఏలోకి మార్చాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన ఎస్ఈఈపీసీ--2026 నివేధికలో ముదిరాజ్ సమాజం సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనంలో ఉన్నట్లు స్పష్టంగా వెలువడిందన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేసి ముదిరాజ్ సమాజానికి తక్షణమే న్యాయం చేయాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ అంశాన్ని త్వరితగతిన పరిశీలించి చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారన్నారు. ముదిరాజ్ సమాజ అభ్యున్నతి, యువత భవిష్యత్తు, సముచిత అవకాశాల కోసం ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు సంజీవ్‌ముదిరాజ్, మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్‌ముదిరాజ్. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు బి.వెంకటేష్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు, ఇతర ముదిరాజ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలకు ఎన్నికైన విద్యార్థిని అక్షర



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని చిల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థిని పి అక్షర రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోస్గి సంతోష విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసు దస్తయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 శనివారం 9-5-2026

# మంత్రి అడ్లూరి.. ఎక్కడున్నావ్?

## వడ్ల కల్లాలకా లేక ఏసీ రూముల్లోనా?

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిప్పులు...!**

**గొల్లపల్లిలో రైతులతో కలిసి చీస 63పై భారీ ధర్నా**

**?క్వింటాల్‌కు 8 కిలోల కోత.. రైతును నిలువునా ముంచుతున్న కాంగ్రెస్ సర్కార్!**



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** చేతకాని మంత్రి పదవి ఎందుకు? అడ్లూరి లక్ష్మణ్‌పై ఈశ్వర్ ఘాటు విమర్శలు.రైతును రాజును చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అన్నదాతను అడుక్కుతినేలా చేస్తోందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్ నిప్పులు చెరిగారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన, కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం మరియు తరుగు పేరుతో జరుగుతున్న దోపిడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రైతులతో కలిసి చీస 63 జాతీయ రహదారిపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించారు.

- అక్కరకు రాని మంత్రి.. అడ్లూరిపై విమర్శల వర్షం
- స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇంఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని కొప్పుల ఈశ్వర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.?"లక్ష్మణ్ కుమార్.. నువ్వు జిల్లా మంత్రివి, నీకు బాధ్యత ఉందా? 'నేను ఇక్కడే ఉన్నాను' అని డప్పు కొట్టుకోవడం కాదు.. ఏ కల్లానికి వెళ్లావు? ఏ రైతు కన్నీళ్లు తుడిచావు? ఆనాడు మా ప్రభుత్వంలో ఒక్క కిలో తరుగు తీస్తేనే రంకెలు వేసిన నువ్వు, ఇప్పుడు 8 కిలోలు కట్ చేస్తుంటే ఏ మొహం పెట్టుకుని తిరుగుతున్నావు? అప్పుడు మిల్లర్లతో కుమ్మక్కు అని వాగిన నువ్వు, ఇప్పుడు ఎవరి దగ్గర ప్యాకేజీలు తీసుకుని మౌనంగా ఉన్నావు?" అని ఘాటుగా ప్రశ్నించారు.?ధాన్యం కొనుగోలులో దారుణమైన పరిస్థితి:
- రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు:?8 కిలోల కోత: కల్లాల వద్ద కాంటా పెడితే బస్తాకు 3 కిలోలు, రైస్ మిల్లుల వద్ద తాలు, తరుగు పేరుతో మరో 5 కిలోలు.. వెరసి క్వింటాల్‌కు 8 కిలోల వరకు కోత విధిస్తూ రైతు నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు.?జీరో కొనుగోళ్లు: జిల్లాలో 15 రోజులుగా కోతలు పూర్తయి 5.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సిద్ధంగా ఉన్నా, ప్రభుత్వం కొన్నది మాత్రం 'సున్నా' అని ఎద్దేవా చేశారు.
- అకాల వర్షాల భయం: ఆకాశం వైపు చూస్తూ రైతులు బిక్కుబిక్కుమంటుంటే, లారీలు పంపలేని ఈ చేతకాని ప్రభుత్వం ఎందుకు అని నిలదీశారు.
- నాడు కేసీఆర్.. నేడు రేవంత్:
- "కేసీఆర్ గారి హయాంలో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొని రైతును ఆదుకున్న చరిత్ర మాది. మక్కలు, జొన్నలు, పెసర్లు ఇలా ఏ పంట పండించినా చివరి గింజ వరకు కొన్నాం. కానీ నేడు రేవంత్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మాటలకే పరిమితమయ్యారు. మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిన పాపం మీది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పోలీసులతో బెదిరింపులా?**

- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న రైతులను పోలీసులతో బెదిరించడం, వీడియోలు తీస్తే కేసులు పెడతామనడం దుర్మార్గమని కొప్పుల ఈశ్వర్ అన్నారు. రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని, తక్షణమే తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎలా స్పందిస్తారో అన్ని రైతు లు ఎదురు చుస్తునారు.



## ఎండల తీవ్రతకు చెక్ .. గుడిబండలో చల్లటి నీటి సేవలు : సర్పంచ్ మందులు నాగయ్య

**కోదాడ మే 08 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: గుడిబండలో చలివేంద్రం ఏర్పాటు -- ప్రజలకు గ్రామ పంచాయతీ ఉపశమనం వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించి ఉపశమనం అందించాలనే ఉద్దేశంతో గుడిబండ గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండుతున్న ఎండలు, అధిక ఉష్ణోగ్రతలతో గ్రామ ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ... వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. గ్రామానికి వచ్చే ప్రతి ఒక్కరికీ చల్లటి తాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇర్ల జయసింహా రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ ఫ్రీ సమాజం కోసం యువత ముందుకు రావాలి



**మద్దిరాల (క్రైమ్ మిర్రర్) :** యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం కూడా నష్టపోతుందని ఏఎస్పీ పాలకూరి నారాయణ సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో పోలుమల్ల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ సొసైటీ రోడ్డు సేఫ్టీ పై అవగాహన కోసం 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడం, అతివేగం నివారించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చు. యువత మంచి అలవాట్లు పెంపొందించుకుని సురక్షితమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై వీరన్న, పోలుమల్ల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు జటంగి శ్రావణ్ కుమార్,రేసు సతీష్,కొతపల్లి అంజి ,ఖజాంచి,తన్నీరు రాకేష్ ,రేసు తరుణ్,జటంగి ప్రవీణ్ కుమార్,అకుల ఉమేష్,మామునూరి ఉపేందర్ గౌడ్మ, సాయి రెడ్డి,మహేష్ ,రవికాంత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీర్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## నెక్నాంపూర్ వెంకటేశ్వర కాలనీలోని గాయత్రీదేవి దేవాలయంలో ఈ నెల 16న ఛండీ హోమం

**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి సర్కిల్ నెక్నాంపూర్ వెంకటేశ్వరకాలనీలోని గాయత్రీదేవి దేవాలయంలో ఈ నెల 16వ తేదీన చండీ హోమం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. చండీ(సప్తశతి) 700 శ్లోకాలుతో హోమం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వాళ్లు 5116 చెల్లించి రసీదు తీసుకోవాలని హోమానికి కావాల్సిన వస్తువులు అన్ని కూడా దేవాలయం వాళ్లే సమకూరుస్తారన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 13వ తేదీలోపు రసీదు తీసుకోవాలన్నారు. సర్వారిష్ట నివారణ, శత్రు జయం, ఆర్థిక అభివృద్ధి, కుటుంబ సౌభాగ్యం, గ్రహ దోష నివారణ, దుర్గా సప్తశతి పారాయణం, 700 మంత్రాలతో హవనం, కుంకుమార్చన, సువాసిని పూజ, హోమ రక్ష, అమ్మవారి తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ మహా హోమంలో భక్తులు సంప్రదాయమైన దుస్తుల్లో మాత్రమే రావాలని, రూ.5116 సమర్పించి పాల్గొనాలన్నారు. గోత్ర నామాలతో ప్రత్యేక సంకల్పం చెప్పబడుతుందన్నారు. మరింత సమాచారం కోసం 9985299933, 8919632607, 6309510072లలో సంప్రదించాలని కోరారు.

## భార్యపై అనుమానం.. కౌన్సిలింగ్ ముగిసిన వెంటనే కత్తితో దాడి.. భర్త అరెస్ట్

**కోదాడ మే 08 క్రైమ్ మిర్రర్ :** కోదాడ పట్టణంలో సంచలనం సృష్టించిన శిరీష హత్య కేసులో ప్రధాన నిందితుడు పాయిలి మణిదీప్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, Cr.No.214/2026 కేసులో దీమీ సెక్షన్ 61(2), 103(1) r/w 3(5) కింద బాబు నగర్‌కు చెందిన పాయిలి మణిదీప్ (26), లారీ డ్రైవర్‌ను మే 8న అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో జుడీషియల్ రిమాండ్‌కు హాజరుపరిచారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, మణిదీప్ మరియు శిరీష సుమారు ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. అయితే భార్యకు ఇతర వ్యక్తితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో మణిదీప్ తరచూ మద్యం సేవించి ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించేవాడని పోలీసులు తెలిపారు. ఈ కారణంగా కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండేవి. మే 6న భార్య, బిడ్డను తిరిగి తన వద్దకు పంపించాలని కోరుతూ మణిదీప్ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. దీంతో శిరీష తన పెద్దమ్మతో కలిసి కౌన్సిలింగ్‌కు హాజరైంది. అయితే కౌన్సిలింగ్‌కు ముందే భార్యను హత్య చేయాలని నిందితుడు తన తల్లితో కలిసి ప్రణాళిక రచించి, ఒక పదునైన కత్తిని తెచ్చి బయట దాచిపెట్టినట్లు విచారణలో తేలింది. కౌన్సిలింగ్ సమయంలో శిరీష తన భర్తతో కలిసి నివసించనని, అతనిపై కేసు పెడతానని చెప్పి వెళ్లిపోయింది. దీంతో ఆగ్రహానికి గురైన మణిదీప్ బయట దాచిన కత్తిని తీసుకొని ఆమె వెంట వెళ్లి, రాత్రి సుమారు 8:05 గంటలకు కోదాడ బస్ స్టాండ్ ఎదుట జగ్గయ్యపేట ఆటో స్టాండ్ వద్ద ఆటో ఎక్కుతున్న సమయంలో దాడి చేశాడు. ఛాతి, భుజం తదితర భాగాలపై విచక్షణారహితంగా పలుమార్లు కత్తితో పొడవడంతో శిరీష తీవ్రంగా గాయపడింది. స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ దాడి కొనసాగించడంతో ఆమె తీవ్ర రక్తస్రావానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. విచారణలో భార్యపై అనుమానంతోనే హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు వెల్లడించారు.

## మోడీ బీజేపీ ప్రభుత్వం రైల్వే శాఖలో ఉద్యోగాల కోతతో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం

**మోడీ బీజేపీ ఉద్యోగాల కోతపై కాంగ్రెస్ ప్రభుత్వం బి.ఆర్.ఎస్ పార్టీ స్పందించాలి.**

**రైల్వే శాఖలో 2% ఉద్యోగాల తంగిపు నిర్ణయాన్ని ఎన్నకు తీసుకోకుంటే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్త పోరాటాలు ఉధృతం చేస్తాం**

**ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ హెచ్చరిక.**

**ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్ ముందు ఏఐవైఎఫ్ నిరసన.**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రైల్వే బోర్డు ప్రకటించిన"మ్యాన్ పవర్ రేషనలైజేషన్ 2026-27" పేరుతో మోడీ, బీజేపీ ప్రభుత్వం 2% ఉద్యోగాల కోత(సుమారు 29,608 పోస్టులు)వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే నిర్ణయనీ ఎన్నకూ తీసుకోకపోతే ఏఐవైఎఫ్ దేశ వ్యాప్త పోరాటాలు ఉధృతం చేస్తాం అన్ని నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితిఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్ హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఖమ్మం రైల్వే స్టేషన్ ముందు ఏఐవైఎఫ్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులపై దాడి ఇప్పటికే రైల్వేలో 3-4 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా కొత్తగా పోస్టులను తగ్గించడం యువత భవిష్యత్తును నాశనం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ప్రైవేటీకరణ కుట్ర సంస్కరణల పేరుతో ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించి, రైల్వే ను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. భద్రతపై ప్రభావం సిబ్బంది కొరత వల్ల లోకో పైలట్లు, టెక్నికల్ వర్కర్లపై పనిభారం పెరిగి రైల్వే భద్రత ప్రమాదంలో పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే 2% పోస్టుల తగ్గింపు నిర్ణయాన్ని బీజేపీ మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలినీ, పెండింగ్ లో ఉన్న ఫలితాలను తక్షణమే విడుదల చేయాలి ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మామిడాల కిరణ్ రెడ్ స్టార్ మధు మాలోత్ శివ రవి నరేష్ సురేష్ సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తెలుసుకోని పరిష్కారం చూపుతున్నాం

**రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి**

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని పరిష్కార మార్గాలు చూపిస్తున్నామని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పీరంచెరువు ప్రాంతాన్ని డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఈ నరేందర్‌గౌడ్, డీఈఈ యాదయ్య, యూబీడీ మేనేజర్ వెంకటేష్, డీఈఎస్‌డబ్ల్యు?యఎం అభిషేక్‌లతో కలిసి సందర్శించి పీరంచెరువు ప్రాంతాన్ని, రోడ్ల పరిసర్థితి, డ్యామేజీలు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా 99 డేస్ ప్రోగ్రామ్‌లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇళ్ల సముదాయంలో అవసరమైన డ్రై నేజీ సిస్మట్, రోడ్డు సదుపాయాల కోసం సంబంధిత అథధికారులు సమగ్ర అంచనాలు(ఎస్టిమేషన్)సిద్ధం చేయాలని ఎస్‌ఈ, ఏఈ, డీఈఈలకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక అవసరతులు అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ పర్యటనలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శతాధిక అవ్వ ఆవేదన.. 'అభయ'మిచ్చిన పొంగులేటి





### 72 గంటల్లోనే కదిలిన రెవెన్యూ యంత్రాంగం..

### గోళ్లపాడులో అధికారుల సర్వే

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** గడిచిన మంగళవారం మంగళగూడెం వేదికగా జరిగిన 'ప్రజా దర్బార్'లో ఓ పండు ముసలి అవ్వ కంటతడి చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మనసు ద్రవించింది. "నీకు నేనున్నా బామ్మా.. ఇది నీ బిడ్డ ప్రభుత్వం" అంటూ ఆయన ఇచ్చిన భరోసా కేవలం మాటలకే పరిమితం కాలేదు.. బుల్లెట్ వేగంతో చేతల్లోకి మారింది. ఆ అభయం ఇచ్చిన 72 గంటలు గడవకముందే శుక్రవారం గోళ్లపాడులో రెవెన్యూ అధికారులు వాలిపోయారు.

**మంత్రి చొరవ.. బామ్మకు కొండంత అండ..!**

గోళ్లపాడుకు చెందిన శతాధిక వృద్ధురాలు వెలుతురు భద్రమ్మ దశాబ్దాలుగా తన భూమి సమస్య పరిష్కారం కాక ఆఫీసుల చుట్టూ తిరుగుతోంది. మంగళవారం జరిగిన ప్రజా దర్బార్‌లో ఆమె తన గోడును మంత్రికి వినిపించుకుంది. భద్రమ్మ దీనస్థితిని గమనించిన మంత్రి పొంగులేటి అక్కడికక్కడే అధికారులను ఆదేశించి.. "ఈ వయసులో ఆ బామ్మను ఇబ్బంది పెట్టవద్దు, వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారం చూపండి" అని గట్టిగా చెప్పారు. వృద్ధురాలి విన్నపానికి మంత్రి ప్రాధాన్యతనివ్వడం అక్కడి వారందరినీ ఆకట్టుకుంది.

**మూడు రోజుల్లోనే క్షేత్రస్థాయికి అధికారులు...**

మంత్రి ఆదేశించిన 72 గంటల్లోనే రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, సర్వేయర్ సతీష్ రెడ్డి బృందం గోళ్లపాడులోని భద్రమ్మ భూమి వద్దకు చేరుకుని, వివాదంలో ఉన్న భూమిని క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల ప్రకారం ఉండాల్సిన సరిహద్దులను సరిపోల్చారు. ఏళ్ల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉందనే కోణంలో పూర్తి వివరాలు సేకరించారు.

**మంత్రి మాట.. ప్రజల్లో కోటి ఆశలు..!**

మంత్రి హామీ ఇస్తే అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో ఈ ఘటనతో స్పష్టమైంది. బామ్మ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క 104 ఏళ్ల వయసులో భద్రమ్మ చూపుతున్న పట్టుదల, మరోపక్క సామాన్యుల కోసం మంత్రి చూపుతున్న చొరవ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం విచారణ ప్రక్రియ వేగవంతం కావడంతో, త్వరలోనే తన భూమికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భద్రమ్మ ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

# రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**గండిపేట(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరాంఘర్ చౌరస్తాలోని పిల్లర్ నెంబర్ 243 వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని పరిశీలించగా ఆ వ్యక్తి మృతి చెంది కనిపించాడన్నారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు స్థానికంగా వాకాబు చేసిన ఎలాంటి వివరాలు అందలేదన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**మణికొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రావణ్‌కుమార్ నూతన కార్యాలయం ప్రారంభం**



గండిపేట(క్రైం మిర్రర్): ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా నాయకులు కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రావణ్‌కుమార్ శుక్రవారం నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పాల్గొని నూతన కార్యాలయాన్ని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ శ్రావణ్‌కుమార్ ప్రారంభించిన ఈ నూతన కార్యాలయం పార్టీ బలోపేతానికి దోహదపడాలని, ఆయన మరింత ఎదుగుతూ ప్రజలకు సేవలు అందించి అనేక విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, బుద్దోలు శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీ శ్రీ, ఏర్పుల కుమార్, మహమ్మద్ బషీర్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం, క్రమశిక్షణ లే వ్యక్తి కి ప్రధానం

**విద్యార్థి గా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోనే ఆ విలువలు నేర్చుకున్నా..హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ తిరుమల దేవి .**

**విశ్వవిద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన కేంద్రాలు - వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య**



గండిపేట(క్రైం మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల 80 వ కాలేజీ డే ఉత్సవాలు శుక్రవారం రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ తిరుమలాదేవి ఈద ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయి విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. తాను 40 ఏళ్ల క్రితం కమ్యూనిటీ సైన్స్ బీఎస్సీ, ఎంఎస్సీ కోర్సు లు ఈ విశ్వవిద్యాలయం లోనే చదివానన్నారు. క్రమశిక్షణ, విలువలు ఈ సంస్థ నుంచే నేర్చుకున్నానని తాను ఇప్పుడు ఎంత ఉన్నత స్థానం లో ఉన్నా ఈ విశ్వవిద్యాలయం లో నేర్చుకున్న మంచి అంశాలే తనను నడిపిస్తున్నాయని వివరించారు. పౌష్టికాహారం, వంటలు, టెక్స్ టైల్స్ వంటి కీలక సబ్జెక్ట్ లు తాము ఆనాడు హోమ్ సైన్స్ కోర్సు లో చదివామని వివరించారు. నేడు ప్రతి ఒక్కరూ శారీరక సౌష్టవం గురించి మాట్లాడుతున్న తరుణాన ఆ కోర్సు ఎంత ఉపయుక్తం గా ఉంటుందో ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. విశ్వ విద్యాలయం లో వృద్ధులకి వెల్ నెస్ సెంటర్ ప్రారంభించడం వంటి అనేక మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు ఉప కులపతి అల్దాస్ జానయ్య ని జస్టిస్ తిరుమలాదేవి అభినందించారు. మొబైల్ కారణం గా ప్రపంచమే మనిషి చేతిలో ఉంటున్న ఈ కాలం లో మానవత్వం, క్రమ శిక్షణ లు కలిగి సమాజం లో మంచి మనుషులు గా గుర్తింపు పొందాలని జస్టిస్ తిరుమలాదేవి విద్యార్థుల కి సూచించారు. ముగ్గురు ప్రధాన మంత్రులు, ఒక ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం అయిన ఈ విశ్వవిద్యాలయం అనేక రంగాలకి ఎందరో ప్రముఖులని అందించిందని అల్దాస్ జానయ్య అన్నారు. ఈ విశ్వ విద్యాలయం విద్యార్థినైన తాను ఉపకులపతి బాధ్యత లు చేపట్టిన తర్వాత విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. వాటిలో కొన్ని కఠినం గా అనిపించినా విద్యార్థుల బాగు కోసమే ఆ నిర్ణయాలు తీసుకున్నామని, విద్యార్థులు అది అర్థం చేసుకోవాలని జానయ్య అన్నారు. విశ్వ విద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన, సంస్కరణ కేంద్రాలని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైననే ఉందని అభిప్రాయపడ్డారు.ఎవరి జీవితానికి వారే బాధ్యులని సవాళ్ళని సానుకూల దృక్పథం తో స్వీకరించి ముందుకెళ్ళాలని సూచించారు. కరెంట్ లేని ఊరి లో పదవ తరగతి వరకూ చదువుకుని పట్టుదల తో అంచె అంచె ల గా తాను నేడు ఈ స్థానానికి చేరుకున్నానని వివరించారు.సాకులు చూపడం మాని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ వ్యవసాయ విశ్వ విద్యాలయం లో చేరే ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఏడాది లోగా తెలుగు నేర్చుకోవాలి అని, ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది అని అల్దాస్ జానయ్య వివరించారు. కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి కళాశాల ప్రగతి నివేదిక ని సమర్పించారు.బీ ఎస్ సీ పూర్తి చేసిన కొందరు విద్యార్థులు తమ కళాశాల అనుభవాలని వివరించారు. ఈ సందర్భంగా కాలేజీ మ్యాగజైన్ సీడీని అతిధులు విడుదల చేశారు.వివిధ పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అమితం గా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిహెచ్.విద్యాసాగర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె.ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సీ. హెచ్. వేణుగోపాల రెడ్డి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె.బి.ఈశ్వరి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేంద్ర రెడ్డి,కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జి డాక్టర్ వి.రామ్ రెడ్డి, బోధన, బోధనేతరసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదీ తెలంగాణ పర్యటనకు ఘన స్వాగతం

**వాంబే కాలనీలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళహారతులు, ముగ్గుల పోటీలు**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రధాని రాకను గౌరవిస్తూ, వారికి ఘనస్వాగతం పలికేందుకు మహిళా మోర్చా ఆధ్వర్యంలో వాంబే కాలనీలో వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మి నేతృత్వంలో స్థానిక దేవాలయ ప్రాంగణంలో మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రధాని మోదీ నిండు నూరేళ్ల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో దేశం మరిన్ని విజయాలు సాధించాలని కాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళ హారతులు సమర్పించారు.ప్రధాని స్వాగత కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగురంగుల ముగ్గులతో వాడవాడలా మోదీకి స్వాగతం పలుకుతూ మహిళలు తమ సృజనాత్మకతను చాటారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళా శక్తి ప్రధాని మోదీకి అండగా నిలుస్తోందని, ఈ స్వాగత ఏర్పాట్లు కార్యకర్తల ఉత్సాహానికి నిదర్శనమని ఆయన కొనియాడారు.ఈ వేడుకలో నాయకులు జయంతి, సరస్వతి, జంగమ్మ, బాలేశ్వరి, సంధ్య దేవి, సుప్రియ, మౌనిక, భవిత, గంగమ్మ, లాస్య లతా, అంజమ్మ, పద్మావతి, గీత, మంగమ్మ, లక్ష్మి మరియు స్థానిక మహిళా మోర్చా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



# INTUC 327 యూనియన్ ఆధ్వర్యములో మేడే వేడుకలు



మునుగోడు మే 08 క్రైమ్ మిర్రర్:మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యములో మేడే కార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు..మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద సబ్ డివిజన్ లీడర్ పెరుమాండ్ల నరసింహ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగురవేశారు..సమాజ నిర్మాణంలో కార్మికులు పోషిస్తున్న పాత్ర కీలకమైనది అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ,హక్కుల పరిరక్షణకు INTUC 327 యూనియన్ పనిచేస్తుందని అన్నారు.జిల్లా అధ్యక్షులు సమ్మిరెడ్డి,డివిజన్ సెక్రెటరీ పాండు,స్వామిరెడ్డి,నాగయ్య,జ్యోష్ణ, నర్సింహస్వామి,అనిల్, బిక్షం, మోహన్,వరప్రసాద్ జిల్లా,డివిజన్ ,నాయకులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 9-5-2026

# ఉత్తమ్ దంపతుల అభివృద్ధిని చూసి ఓర్వలేక హరీష్ రావు విమర్శలు: కాంగ్రెస్ నాయకులు

### హరీష్ రావు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు ఫైర్: హరీష్ రావు అబద్ధాల కోరు

### అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు....


### మాజీ మంత్రి కి పిచ్చి పట్టింది.. హరీష్ రావు విమర్శలకు బ్రేక్ వేయాల్సిన సమయం వచ్చింది...

**కోదాడ, మే 08 క్రైమ్ మిర్రర్ :** కోదాడ--హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అభివృద్ధి ధ్యేయంగా ఉత్తమ్ పద్మావతి దంపతులు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారిని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. గత బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో సాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.హరీష్ రావు మాట్లాడే ముందు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన పనులను గుర్తు చేసుకోవాలని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని హెచ్చరించారు. అభివృద్ధిపై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సిద్ధమేనని, కానీ అబద్ధపు ఆరోపణలు మానుకోవాలని సూచించారు.ఇ కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తర్ పాండురంగారావు, చింతలపాటి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి,పారసీతయ్య , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వైస్ చైర్మన్ బషీరు, కౌన్సిలర్లు నరసయ్య, చైతన్య నాయక్, వంగూరి గోపి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సువేందు..

### మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అభినందనలు



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** పశ్చిమ బెంగాల్ భారతీయ జనతా పార్టీ శాసనసభా పక్ష నేతగా, ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ సువేందు అధికారికి భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సువేందు అధికారికి ఉన్న అచంచలమైన ప్రజాబలం, ధైర్యవంతమైన నాయకత్వ లక్షణాలు, పశ్చిమ బెంగాల్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తాయని, ఆయన సారథ్యంలో బీజేపీ శ్రేణులు, రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా, వికసిత భారత్ లక్ష్య సాధనలో సువేందు అధికారి కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. త్రిపుర సుందరి అమ్మవారి ఆశీస్సులతో, ఆయన నిరంతరం ప్రజల సంక్షేమం కోసం, బెంగాల్ అభివృద్ధి కోసం శ్రమించే శక్తిని, ఆయురారోగ్యాలను పొందాలని బూర నర్సయ్య గౌడ్ ఆకాంక్షించారు.

# ప్రధాని మోడీ సభ విజయవంతం కావాలని ప్రత్యేక హారతి కార్యక్రమం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడీల పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శివరాంపల్లి విజయానంద్ గార్డెన్ సమీపంలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహించారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అయిన అనంతరం మే 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న తొలి భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని, అలాగే ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ-- గోషామహల్ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, హరికిషన్, సరితా రెడ్డి, కృష్ణవేణి, ఎం. మాధవి తదితర మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వివాహ వేడుకలు సందడిగా కొనసాగుతున్న నేపథ్యంలో, పలు వివాహ శుభకార్యాలకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వధూవరులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు పరస్పర అవగాహన, ప్రేమాభి మానాలతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో కుటుంబ వ్యవస్థ బలోపేతానికి వివాహ బంధం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమాలకు కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురా రోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కొనసాగాలని ఆకాంక్షించారు.వివాహ వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్తీక్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వధూవరుల కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నేతలు

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల పరిధిలోని చొల్లేడు గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కట్కూరి శ్రీను కుమార్తె వివాహ వేడుకలు కొంపల్లి లోని కంఠమహేశ్వర ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే,వివిధ సంఘాల నాయకులు , పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# కారు ఢీకొని మహిళ మృతి



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 8:** మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పరిధిలో జప్తివీరప్పగూడెం రోడ్డుపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బుడ్డి తండా రాజేంద్రనగర్‌కు చెందిన ధనవత్ వెంకటేష్ (23), అదే గ్రామానికి చెందిన ధనవత్ లక్ష్మి (60)తో కలిసి హీరో స్ప్లెండర్ మోటార్‌సైకిల్‌పై మిర్యాలగూడ వైపు వెళు తున్నారు. వెంకటాద్రిపాలెం గ్రామ శివారుకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన స్విఫ్ట్ కారు వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ బైక్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో బైక్ వెనుక కూర్చున్న లక్ష్మికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ తెలిపారు. వెంకటేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు.ఘటనపై సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో పారదర్శకత పాటించాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### జగిత్యాల బీట్ బజార్ కేంద్రంలో మొక్కజొన్న కొనుగోళ్ల పరిశీలన



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ?అకాల వర్షాల వేళ రైతులు అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ సత్యప్రసాద్.?రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామని, కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్ బజార్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి సందర్శించారు.?రైతులకు భరోసా - మంత్రి ఆదేశాలు: ?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పరీక్షలు, తూకం ప్రక్రియ మరియు రవాణా అంశాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.?త్వరితగతిన చెల్లింపులు: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా కొనుగోళ్లు పూర్తి చేసి, నిర్ణీత సమయంలో చెల్లింపులు జరపాలని ఆదేశించారు.?వర్షాల పట్ల అప్రమత్తత: జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.?ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది: "ప్రకృతి కన్నెర్ర చేసినా, ప్రజా ప్రభుత్వం రైతులను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రైతు సంక్షేమానికి మేము కట్టుబడి ఉన్నాం" అని మంత్రి భరోసా ఇచ్చారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు.?అందుబాటులో మౌలిక సదుపాయాలు:ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కలిగే నష్టాన్ని నివారించేందుకు రైతులు రాత్రి సమయాల్లో ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచాలని సూచించారు.?అధికారులకు కలెక్టర్ సూచనలు:జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, దానిని ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ

హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ఈరోజు మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ప్రాజెక్టు పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. మూసీ పునరుజ్జీవనం కేవలం ఒక ప్రాజెక్టు మాత్రమే కాదు, అది మన నగరవాసుల సామాజిక బాధ్యత. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్నదే మా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. అందుకే ఉన్న నిర్మాణాలపై అతి తక్కువ ప్రభావం పడేలా అలైన్ మెంట్ లో మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ఫేజ్-1 కోసం సుమారు 7,055 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టనున్నాము. ఇందుకోసం ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏఐఐబీ) నుండి నిధులు సమకూర్చుకునే చర్చలు విజయవంతమయ్యాయి.మొదటి దశలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నుండి బాపుఘాట్ వరకు ఎటువంటి ఆవాసాలు లేని మొదటి ఐదు కిలోమీటర్ల పనులను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. నదిలో నీటి నిల్వను పెంచి పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి అత్యాధునిక రబ్బర్ డ్యామ్ నమూనాలను పరిశీలించాము. 2026 ఆగస్టు నాటికి అన్ని అనుమతులు పూర్తి చేసి, డిసెంబర్ 2027 నాటికి ఈ బృహత్తర ప్రాజెక్టును పూర్తి చేయడమే మా లక్ష్యమని అన్నారు.నార్సింగి నుండి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్, మురుగు నీటి శుద్ధి కేంద్రాలు మరియు వరద నియంత్రణ గోడల నిర్మాణంలో ఐఐటి, జెఎన్ టియూ వంటి సంస్థల సాంకేతిక సహకారంతో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశాం. అభివృద్ధి మరియు ప్రజల హితం సమాంతరంగా సాగుతూ, హైదరాబాద్ రూపురేఖలను మార్చేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.